


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

గురువారం 2 అక్టోబర్ 2025 | 12 పేజీలు


# విజయాల దశమి.. ఈ దసరా..

- సకల శుభాలను పంచే పండుగ
- ఆయుధ పూజ, వాహన పూజకు ప్రాధాన్యత
- విందు, వినోదాలు.. ప్రతీ ఇంట్లో కోలాహలం
- కుటుంబాల్లో ఆనందాలు.. సరదా.. సరదాలు..



సూర్య కాల్వ శ్రీరాంపూర్

దసరా వచిందయ్యా.. సరదా తెచ్చిందయ్యా.. దశమి వచిందయ్యా.. దశనే మార్చిందయ్యా.. జయహో దుర్గా భవానీ.. హెూయ్.. వెయ్యరో పువ్వుల హారాన్ని.. హెూయ్.. ఈ పాట చాలు దసరా వైభవాన్ని తెలిపేందుకు.. విజయ దశమిగా పిలుచుకునే దసరాను సకల శుభాలను పంచే పండుగగా భావిస్తారు.. దసరా రోజున ఆయుధ పూజ, వాహన పూజకు ప్రాధాన్యత ఇస్తారు. విందు, వినోదాలతో కోలాహలంగా గడుపుతూ కుటుంబాలన్నీ సరదా.. సరదాగా పండుగను జరుపుకుంటారు. 2లో




























# బీజేపీ స్థానిక ఎన్నికల్లో పూర్తి స్థాయి పోటీకి సిద్ధం

## - జడ్పీటీసీ అభ్యర్థుల ప్రకటనతో ప్రారంభం - రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు స్పష్టం చేశారు. మొదటగా జడ్పీటీసీ అభ్యర్థులను ప్రకటిస్తామని, ఏకగ్రీవం గా ఉన్న చోట బి-ఫారం ఇవ్వాలని నిర్ణయించుకున్నామని వెల్లడించారు. బుధవారం కరీంనగర్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిందని, కేంద్ర నిధులను దారి మళ్లించి గ్రామాల అభివృద్ధి అడ్డుకుందని ఆయన ఆరోపించారు. సర్పంచులు ఆర్థిక ఇబ్బం దులు ఎదుర్కొని ఆత్మహత్యలకు పాల్పడిన దుస్థితి కి బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమన్నారు. పంచా యతీలు కరెంట్ బిల్లులు కూడా చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. కాంగ్రెస్‌పై దాడి చేసిన రామచంద్రరావు రైతు భరోసా వంటి వాగ్దానాలు అమలు చేయడంలో విఫలమైందని, కానీ పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, ఉచిత బియ్యం, గ్రామీణ అభివృద్ధి పనులు అన్నీ కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతున్నాయని గుర్తుచేశారు. ఎరువుల సబ్సిడీ రూపంలో గ్రామాలకు రూ. 40 వేల కోట్లు అందజేస్తున్నామని, ఇటీవల లక్ష మెట్రిక్ టన్నుల యూరియా కూడా పంపిణీకి అందిందని తెలిపారు. రిజర్వేషన్ల అంశంపై మాట్లాడుతూ, బీజేపీ బీసీ రిజర్వేషన్లకు కట్టుబడి ఉందని, కానీ రాజకీయ ప్రయోజనాల కోసం బీసీ-ఈ ముస్లిం లకు రిజర్వేషన్లు కల్పించడాన్ని వ్యతిరే కిస్తున్నామని స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికలు ఆలస్యమవడానికి కాంగ్రెస్ పార్టీనే కారణమని, కోర్టు తీర్పును ముందుగానే ఊహించడం తగదని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం లో బీఆర్ఎస్ అవినీతి పాల్పడిందని, మొత్తం ప్రాజెక్టుపై విచారణ జరగాలని ఆయన డిమాండ్ చేశారు. పార్టీ ఫిరాయింపులకు బీజేపీ వ్యతిరేక మని, పార్టీని వీడేటప్పుడు తప్పనిసరిగా రాజీ నామా చేయాలని అభిప్రాయపడ్డారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే బీజేపీని గెలిపించాలంటూ ప్రజలకు పిలుపునిచ్చారు.

# స్ట్రాంగ్ రూంలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి జిల్లాలోని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల, రామగిరి లోని జేఎన్టీయూ మంథని ఇంజనీరింగ్ కళాశాల, గోదావరిఖని లోని ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలలో స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు నిమిత్తం బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ, డి.సి.పి కరుణాకర్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో పెద్దపల్లి నియోజక వర్గం పరిధిలోని 6 మండలాలు, రామగిరి మండలంలోని జేఎన్టీయూ కళాశాలలో మంథని నియోజకవర్గ పరిధిలోని 4 మండలాలు, గోదా వరిఖని ప్రభుత్వ డిగ్రీ మరియు పి.జి (గోదావరి ఖని) కళాశాలలో పాలకుర్తి, అంతర్గం, ధర్మారం, మండలాలకు సంబంధించిన బ్యాలెట్ బాక్సులు భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేశా మని కలెక్టర్ తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు, కౌంటింగ్ నిర్వహణ సంసిద్ధతను కలెక్టర్ పరిశీ లించారు. మంథని, గోదావరిఖని నియోజకవ ర్గం సంబంధించి 7 మండలాలకు స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ అక్టోబర్ 23న, పెద్ద పల్లి నియోజకవర్గానికి సంబంధించి 6 మండలా లకు పోలింగ్ అక్టోబర్ 27న జరుగుతుందని అన్నారు. ఈ పర్యటనలో జడ్పీ సీఈవో కాకరాల నరేందర్, ఆర్డీవోలు గంగయ్య, కానబోయిన సురేష్, తహసిల్దార్లు పర్వంది సుమన్, ఎంపీడీవో లు బబ్బి శైలజ రాణి, మునిగంటి సురేష్, రామ గిరి ఎస్ఐ టి.శ్రీనివాస్, పోలీస్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో నిందితుల అరెస్టు

**సూర్య-గోదావరిఖని**



పట్టణంలోని కోదండ రామాలయం సమీపంలో గల సింగరేణి క్వార్టర్‌లో ఆర్ఎఫ్ సిఎల్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగి (ఫిజీషియన్ అసిస్టెంట్) యశ్వంత్ పై జనవరి 7వ తేదీన జరిగిన హత్యాయత్నం కేసులో నిందితులను అరెస్ట చేసినట్లు స్థానిక వన్ టౌన్ సిఐ ఏ.ఇంద్రసేనారెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం ఇక్కడి వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిఐ మాట్లాడుతూ యశ్వంత్ ఇంట్లో ఉన్న సీసీ కెమెరాలో నిందితుడి ముఖం రికార్డు కావడంతో దాని ఆధారంగా విచారణ చేపట్టినట్లు తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు కన్నం ఛత్రపతిని అతని ఇంటి వద్ద అదుపులోకి తీసుకొని విచారించగా హత్యాయత్నంలో పాల్గొన్న వారి పేర్లను, కారణాలను వెల్లడించినట్లు చెప్పారు. ప్రధాన నిందితుడు కన్నం చత్రపతి తల్లి కన్నం సంధ్య గోదావరిఖని సింగరేణి ఏరియా ఆసుపత్రిలో కాంట్రాక్టు పద్ధతిలో స్టాఫ్ నర్స్‌గా పని చేస్తుంది. ఇదే ఆసుపత్రిలో డ్రైవర్స్ మార్చే పనుల వ్యవహారంలో తలెత్తిన వివాదంలో యశ్వంత్ డీఎస్ హెూమ్ కేర్ సర్వీస్ నడిపే వ్యక్తి అధిక డబ్బులు వసూలు చేస్తున్నాడని, అలాంటి వ్యక్తి వద్ద తాను పని చేయలేను అని సంధ్య చెప్ప గా ఆ మాటలు నాగరాజు, భార్య దేవి యశ్వంత్ కి చెప్పగా యశ్వంత్ రెండు మూడుసార్లు అసభ్య పదజాలంతో సంధ్యను తిట్టినట్లు తమ ప్రాథ మిక విచారణలో వెలుగైనట్లు చెప్పారు. అంతేకాకుండా ఇతర వ్యక్తులతో అక్రమ సంబంధాలు ను అంటగట్టడంతో బాధపడి ఛత్రపతి కి వచ్చి చెప్పు కుంది. అతను బాధపడి తన స్నేహితులైన అనవేన సాయి తేజ అలియాస్ చింటూ, నల్లంగుల ప్రసాద్ అలియాస్ సన్నీ అనే వ్యక్తులకు చెప్పుకొని బాధపడి యశ్వంత్ ను ఏదైనా చేయాలనే ఆలోచనతో జనవరి 7వ తేదీన మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఛత్రపతి, అతని తల్లి తల్లి, అనవేణి సాయి తేజ, నల్లంగుల ప్రసాద్ అందరూ కలిసి యశ్వంత్ పై దాడి చేయా లనే ఆలోచనతో ఇంటి లోపలికి వెనుక గోడ దూకి వెళ్లారు. తల్లిని తిట్టాడు అనే కోపం ఛత్రపతి కత్తితో యశ్వంత్ పై విచక్షణ రహితంగా ముఖం పైన, తల పై దాడి చేయగా అక్కడే కుప్పకూలిపోయాడు. అనంతరం అందరూ కలిసి గోడదూకి వెనుక నుండి వెళ్లిపోయినట్లు సిఐ చెప్పారు. అప్పటినుంచి నిందితులు పోలీసులకు దొరక్కుండా తిరుగుతుండడంతో ప్రత్యేక క్రైమ్ పార్టీని ఏర్పాటు చేసి నిందితులను పట్టుకున్నట్లు చెప్పారు. సంధ్య పరారీలో ఉండగా మిగతా వారిని అదుపులోకి తీసుకొని రిమాండ్ పంపినట్లు చెప్పా రు. నిందితులను చాకచక్యంగా పట్టుకోవడానికి కృషిచేసిన క్రైమ్ పార్టీ హెడ్ కానిస్టేబుల్ నీలిగొండ రమేష్ అలియాస్ కాటారం రమేష్, సదానందం, శ్రీనివాస్,కానిస్టేబుళ్లు రమేష్, మధుకర్, శ్రీనివాస్‌ను సిఐ అభినందించారు.

## సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

**- గంగాధర ఎస్సై వంశీ కృష్ణ**

**సూర్య గంగాధర**

సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని గంగాధర ఎస్సై వంశీ కృష్ణ అన్నారు. 'సైబర్ జాగ్రూక్త దివస్'లో భాగంగా గంగాధర మండలంలోని మధురానగర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలు ఏ విధంగా జరుగుతున్నాయో వివరించారు. వ్యాపారం, పెట్టుబడి మోసం, పార్ట్-టైమ్ ఉద్యోగ మోసాలు, గుర్తింపు దొంగతనం, అనధికార క్రెడిట్ కార్డ్ వినియోగం, రుణ మోసాలు, నకిలీ రుణ యాప్‌లు, ఆర్థిక ఉచ్చులు ప్రకటన మోసాలు,ఆన్‌లైన్‌లో డెలివరీ చేయని వస్తువులు, సేవలు, ఆన్‌లైన్ భద్రతా చిట్కాలు - డిజిటల్ ప్రపంచంలో మనల్ని మనం ఎలా రక్షించుకోవడం అనే విషయాల పట్ల ప్రజలకు అవగాహన కల్పిం చారు. ఎస్ ఎం ఎస్, ఓ టి పి, వ్యక్తి గత రుణాలు అంటూ ఏదో ఒక కారణం తో మోసాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఏదైనా మోసపురితా ఫోన్ కాల్స్ వస్తే వెంటనే 1930 నెంబర్‌కు ఫోన్ చేయాలన్నారు.




## 10వ రోజైన మహిషాసుర వర్ధిని అవతారంలో ప్రత్యేక పూజలు

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం కేంద్రంలో శరన్నవరాత్రి ఉత్సవాలను పుర స్కరించుకొని 10వ రోజైన బుధవారం మహిషాసుర వర్ధిని అవతారంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు నిర్వ హించే కుంకుమ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బుధవారం అమ్మవారు మహిషాసుర వర్ధిని అవతారం ఎత్తగా దుర్గాదేవి విగ్రహం వద్ద కుంకుమార్చన పూజలు నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. భక్తిశ్రద్ధలతో మహిళలు అమ్మవారికి కుంకుమార్చన పూజలు చేశారు. అనంతరం వారికి ఆలయం తరఫున తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తులకు ఆలయ నిర్వాహకులు అన్నదానం చేశారు.

## డీఎస్పీగా ఎంపికైన మొదుంపల్లి మహేశ్వరిని సన్మానించిన సీపీ గౌష్ ఆలం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రక టించిన గ్రూప్-1 ఫలితాల్లో అత్యున్నత విజయాన్ని సాధించి, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (DSP)గా ఎంపికైన కరీంనగర్ జిల్లా, మానకొండూరు మండల కేంద్రానికి చెందిన మొదుంపల్లి మహేశ్వరి (29)ని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ బుధవారం అభినందించారు. కమీషనర్ కార్యాలయంలో సీపీని కలిసిన మహేశ్వరిని, సీపీ గౌష్ ఆలం శాలువాతో సత్కరించి, ఆమె అంకితభావం, కృషిని ప్రశంసించారు. ఉన్నతమైన పోలీస్ అధికారిగా ప్రజాసేవలో తనదైన ముద్ర వేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మహేశ్వరి వెంట ఆమె తల్లి శంకరమ్మతో పాటు శేఖర్, శివలింగం, కనకం శ్రీనివాస్, రాజేందర్‌లు కూడా కమీషనర్ ను కలిసిన వారిలో ఉన్నారు.

## విద్యుదాఘాతంతో విద్యుత్ ఉద్యోగి మృతి

**- మృతునికి న్యాయం చేయాలని బంధువుల ఆందోళన**

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మున్సిపల్ పరిధి లోని బోర్నపల్లి శివారులోని 133/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ లో బుధవారం జరిగిన విద్యుదా ఘాతంలో విద్యుత్ సంస్థలో పని చేసే ఆర్టిజన్ 2 ఉద్యోగి బోడ శంకర్ రెడ్డి మృతి చెందాడు. వివరాలలోకి వెళితే... సబ్ స్టేషన్‌లో ఆర్టిజన్ 2గా పని చేస్తున్న శంకర్ రెడ్డి బుధవారం సబ్ స్టేషన్ లో మరమ్మత్తులు చేస్తున్న సమయంలో ఆయన విద్యుత్ స్తంభం పై ఎక్కిన క్రమంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా తీవ్ర విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు హుజురా బాద్ మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి. అతనికి భార్య స్వాతి, కుమారులు రాం చరణ్, బబ్లు కలరు. శంకర్ రెడ్డి మృతితో కుటుంబ సభ్యులు బంధువులు సబ్ స్టేషన్ వద్ద ఆందోళన చేశారు. అతని కుటుం బానికి న్యాయం చేస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో వారు శాంతిం చారు. శంకర్ రెడ్డి మృతితో రంగాపూర్ గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.



## రాంలీలాకు ముస్తాబవుతున్న స్టేడియం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ సెంటినరీ కాలనీ రాణీ రుద్రమ దేవి స్టేడియం రాంలీలా కార్య క్రమానికి ముస్తాబవుతోంది. రావణాసురుని భారీ కటౌట్ ని బాంబులు, టపాకాయ లతో దహనం చేయడానికి ఏర్పాటు చేశారు. గ్రౌండ్ లో భారీ లైటింగ్‌తో పాటు సిరీస్ లైటింగ్‌తో తీర్చిదిద్దారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల


# రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం. హరిత**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్,ఎన్నికల అధికారి ఎం.హరిత కోరారు.మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ బుధవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు రాజకీయ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన సందేహాలకు అధికారులు సమాధానం ఇచ్చారు.కలెక్టర్, ఎన్నికల అధికారి మాట్లాడారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని నిక్కచ్చిగా, పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ర్యాలీలు, సభలు, ప్రచారాలు నిబంధనల ప్రకారం, ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి నిర్వహించుకోవాలని కోరారు. మన జిల్లాలో రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు, రెండు, మూడో విడతలో గ్రామ పంచాయితీ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో హెల్ప్ లైన్, ఫిర్యాదుల కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు.సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, జడ్పీ డిప్యూటీ సీఈఓ గీత, డీపీఓ షర్ఫుద్దీన్, ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో హెల్ప్ లైన్/ ఫిర్యాదుల కేంద్రం ఏర్పాటు

**- ప్రారంభించిన అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో హెల్ప్ లైన్/ ఫిర్యాదుల కేంద్రం బుధవారం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ప్రారంభించారు. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో హెల్ప్ లైన్/ ఫిర్యాదుల కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. సర్పంచ్, వార్డ్ సభ్యులు, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులకు సలహాలు, సూచనలు అందిస్తారని, ఎన్నికల విషయమై ఫిర్యాదులు స్వీకరిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈఓ గీత పాల్గొన్నారు.

## విజయదశమి అందరికి విజయాలు చేకూర్చాలి

**- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**

**- జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయుధ, వాహన పూజలు**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



విజయదశమి పండుగ ప్రజలకు అన్ని రంగాలలో విజయం చేకూర్చాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే ఆకాంక్షించారు.బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని ఆర్మ్డు రిజర్వ్ విభాగంలో దసరా సందర్భంగా ఆయుధ పూజ, వాహన పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ దుర్గా దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.విజయదశమి పర్వదినం అందరికి సుఖ సంతోషాలు కలిగించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు,పోలీస్ అధికారులకు, సిబ్బందికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈపూజా కార్యక్రమాలలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్.ఐలు మధుకర్, యాదగిరి, సి.ఐలు కృష్ణ, నాగేశ్వరావు, మధుకర్, శ్రీనివాస్, ఆర్.ఎస్.ఐలు, ఎస్.ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

## "మా వృద్ధాశ్రమం"లో కేకే తల్లిదండ్రుల జ్ఞాపకార్థం బట్టల పంపిణీ

**సూర్య గంభీరావుపేట**



క్రీ.శే.కే.బి నారాయణరెడ్డి అహల్య దంపతుల జ్ఞాపకార్థం సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, గంభీరావుపేట మండల కేంద్రంలోని మా అనాథ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు చీరలు, డ్రెస్సులు,బియ్యం, కిరాణా సామాగ్రి ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్లా బాల్రెడ్డి మిత్రబృందం పంపిణీ చేశారు. కేకే మహేందర్ రెడ్డి జనార్ధన్ రెడ్డి అద్వకేట్లు వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వృద్ధులకు వారి వంతు సహాయంగా పండగ వాతావరణం వృద్ధుల కన్నులలో మనసులో ఆనందం నింపడానికి వృద్ధాశ్రమానికి చేయూతనివ్వడం అభినందనీయమని ఏళ్ల బాల్రెడ్డి, వృద్ధాశ్రమ నిర్వాహకులు నంది అవార్డు గ్రహీత మల్లు గారి నరసయ్య గౌడ్ అన్నారు.

## ఇంచార్జి డీపీఆర్ఓగా లక్ష్మణ్ కుమార్

**సూర్య రాజన్న సిరిసిల్ల**



జిల్లా ఇంచార్జి పౌర సంబంధాల అధికారిగా (కరీంనగర్ ఏడీ) లక్ష్మణ్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ హరితను మర్యాద పూర్వకంగా కలిసి, పుష్ప గుచ్చం అందజేశారు. జర్నలిస్టులకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని సూచించారు. ఐ అండ్ పీఆర్ స్పెషల్ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లా ఇంచార్జి పౌర సంబంధాల అధికారిగా (కరీంనగర్ ఏడీ) లక్ష్మణ్ కుమార్ విధుల్లో చేరారు.

## దసరా పండగ ప్రశాంతంగా జరుపుకోవాలి

**- ఎస్ఐ అనిల్ కుమార్**

**సూర్య గంభీరావుపేట**




దసరా, దేవి నవరాత్రులు ప్రశాంతంగా జరుపుకోవాలని గంభీరావుపేట ఎస్ఐ పి.అనిల్ కుమార్ అన్నారు.పోలీస్ స్టేషన్ ఆవరణలో విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు.ఎస్ఐ మండల ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. నేడు జరిగే జమ్మి వేడుకలకు స్థానిక ప్రజలు సహకరించాలన్నారు. గ్రామాలలో దసరా ఉత్సవం జరుగు సమయంలో పిల్లలకి ద్విచక్ర వాహనాలు ఇచ్చి రోడ్డు మీదకి పంపవద్దని డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని ఉత్సవాల్లో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజలందరూ సహకరించాలని పేర్కొన్నారు.

## గ్రామ కురువ సంఘం నూతన అధ్యక్షుడిగా దయ్యాల కొమురయ్య

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం తడగొండ గ్రామ కురుమ సంఘం ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ఎన్నిక. అధ్యక్షుడిగా దయ్యాల కొమరయ్య, ఉపాధ్యక్షులు గజ్జె బీరయ్య, కోశాధికారి గుంటి కొమురయ్య,ప్రధాన కార్యదర్శి మొట్టే కనకయ్య, సంయుక్త కార్యదర్శి కంబాల మహంకాళి, సలహాదారులు దయ్యాల మల్లేశం, భూమల మహేష్, మొట్ట మల్లయ్య, అల్లం పట్ల లక్ష్మయ్యలను కురుమ సంఘం ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి నూతనంగా ఎన్నుకోవడం జరిగింది.

## స్టార్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులుగా కంబాల ప్రశాంత్

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో స్టార్ యూత్ అసోసియేషన్ సమావేశం బుధవారం ఏర్పాటు చేసి నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కంబాల ప్రశాంత్,ఉపాధ్యక్షులు ఆకుల జలంధర్,క్యాషియర్ సింగరి రామ్ చరణ్ సభ్యులు తదితరులు ఉన్నారు. నూతన కార్యవర్గం మాట్లాడుతూ మాపై ఉంచిన బాధ్యతలు సక్రమంగా నెరవేర్చి యూత్ అసోసియేషన్ అభివృద్ధికి తోడ్పడుతామని ఈ సందర్భంగా తెలిపారు.

## స్థానిక ఎన్నికల ప్రవర్తన నియమాలను ప్రతి ఒక్కరు పాటించాలి

**- ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలపై ప్రత్యేక సమావేశం**

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) సమావేశం జరిగింది. ఎన్నికల సమయంలో అమల్లోకి వచ్చే ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని అధికారులు ఈ సందర్భంగా తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన వెంటనే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి వస్తుందని, ఎన్నికల ప్రక్రియలో, పారదర్శకత, శాంతి భద్రత కోసం ఇది అవసరమని వివరించారు. రాజకీయ పార్టీలప్రతినిధులు హాజరైన ఈ సమావేశంలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను స్పష్టంగా తెలియజేశారు. ఓట్లు కోసం డబ్బు, బహుమతులు, మద్యం పంచరాదు, అధికారిక వనరులు ఉపయోగించరాదు, మతం, కులం, ప్రాంతం పేరుతో ఓట్లు అడగరాదు, ఓటర్లకు ప్రలోభాలు చూపరాదు, ఎన్నికల ప్రచారం శాంతియుతంగా జరగాలని స్పష్టం చేశారు. ప్రత్యర్థులపై వ్యక్తిగత విమర్శలు చేయకుండా ప్రశాంతమైన ఎన్నికల వాతావరణాన్ని కొనసాగించాలని అధికారులు సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ ఎల్ రాధ, ఎంపీవో ప్రదీప్ కుమార్, సిబ్బంది, వివిధ పార్టీల రాజకీయ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌పిఎల్ టోర్నమెంటుకు బహుమతులు ప్రకటించిన భీమరాజు కనకరాజు

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం రామన్నపేట ప్రీమియర్ లీగ్ (ఆర్‌పిఎల్)02 టోర్నమెంట్‌లో భాగంగా టోర్నమెంట్ విజేతలకు అలాగే రన్నర్ విభాగంలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బహుమతులను రామన్నపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు భీమరాజు కనకరాజు బహుమతులను ప్రకటించగా రామన్న పేట ఆర్‌పిఎల్ టోర్నమెంట్ గ్రామంలో జరుగుతుంది. ఈ సందర్భంగా కనకరాజు మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడల పట్ల ఆసక్తి చూపాలని క్రీడల వలన మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం కలుగుతుందని ఈ సందర్భంగా అన్నారు. టోర్నమెంట్ నిర్వహణకు సహకరించిన భీమరాజు కనకరాజుకు స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఆ వార్డులకు ఎస్సీ రిజర్వేషన్ కేటాయించాలి

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం బంజేరు గ్రామపంచాయతీకి స్థానిక ఎన్నికల్లో ఎస్సీలకు రిజర్వేషన్ కల్పించకపోవడంపై అంబేద్కర్ నగర్ కాలనీ దళితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ప్రతి ఎన్నికల్లో 6,7,8వార్డులను SCలకు కేటాయించేవారు. గ్రామం లోని 8 వార్డుల్లో 718 మంది ఓటర్లు ఉండగా..ఎస్సీలు ఉన్న మూడు వార్డుల్లో కలిపి 240 మంది ఓటర్లు ఉన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ వార్డులకు ఎస్సీ రిజర్వేషన్ కేటాయించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ నగర్ వాసులు ఉన్నారు.

# క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

## - జగిత్యాల టౌన్ సీ ఐ కరుణాకర్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని జగిత్యాల పట్టణ సీఐ కరుణాకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో సెప్టెంబర్ 21 నుండి జరుగుతున్న జగిత్యాల ప్రీమియర్ క్రికెట్ లీగ్ ఫైనల్ మ్యాచ్ బుధవారం జరుగగా, జగిత్యాల టౌన్ ఇన్స్ పెక్టర్ పి.కరుణాకర్ టాస్ వేసి మ్యాచ్ ప్రారంభించారు. హెూరాహెూరీగా జరిగిన ఫైనల్ మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేసిన దర్పణ్ టీం 80 పరుగులు చేయగా, అనంతరం బ్యాటింగ్ చేసిన స్ట్రీట్ బాయ్స్ టీం 9.4 ఓవర్లలో లక్ష్యాన్ని చేధించి మ్యాచ్లో విజయం సాధించింది.



విన్నర్, రన్నర్ టీంలకు కాంగ్రెస్ నాయకులు ఆడువాల లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ చుక్క నవీన్, వ్యాపార వేత్త కొండా లక్ష్మణ్ లు టీం స్పాన్సర్స్ ట్రోఫీలు అందించారు. టోర్నమెంట్లో గణేష్కు బెస్ట్ బ్యాట్స్మెన్ ట్రోఫీ, గుగ్గిళ్ల శ్రీనుకు బెస్ట్ బౌలర్గా ట్రోఫీని, టోర్నమెంట్ మూడవస్థానంలో నిలిచిన సఫారీ స్ట్రైకర్స్, నాలగవ స్థానంలో నిలిచిన సన్ రైజర్స్ జగిత్యాల టీంలకు ట్రోఫీలను అందించారు. అనంతరం సీఐ కరుణాకర్ మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. యాంటీ డ్రగ్స్ పేరిట జగిత్యాల ప్రీమియర్ క్రికెట్ లీగ్ నిర్వహించిన యాకుబ్ సోని, అబ్దుల్ హఫీజ్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్లో పాల్గొన్న క్రికెట్ టీముల స్పాన్సర్స్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

### చండీ హెూమంలో పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య ధర్మపురి**



దేవి నవరాత్రుల సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి అనుబంధ దేవాలయమైన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం, ధర్మపురి పట్టణంలోని న్యూ టిటిడిలో నవదుర్గసేవ సమితి ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన చండీ హెూమాలల్లో సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం అమ్మవారిని దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

### దుర్గా మాత సన్నిధిలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం లోని అల్లిపూర్ గ్రామంలో హనుమాన్ దేవాలయంలో దేవి నవరాత్రి ఉత్సవాలలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం అమ్మవారికి పల్లకి సావాను అల్లీపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు ఎంబారి వెంకటేష్ సమర్పించగా, అట్టి పల్లకీని మాజీ మంత్రి ప్రారంభించారు. వీరి వెంట కాంగ్రెస్ నాయకులు గుర్రం మహేందర్ గౌడ్, మాజీ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి,స్థానిక నాయకులు, భవాని సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### పోలీస్ స్టేషన్కు TV అందజేసిన రెడ్ స్టార్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు

**సూర్య, కొడిమ్యాల**



కొడిమ్యాల మండల కేంద్రంలోని రెడ్ స్టార్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు గత 29 సంవత్సరాలు నుండి గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకుంటూ, గ్రామంలో దేశభక్తి పెంపొందించే కార్యక్రమంలో భాగంగా నిత్య జనగణమన కార్యక్రమాన్ని గత 8 సంవత్సరాల నుండి నిర్వహిస్తున్నారు. అదే విధంగా కొడిమ్యాల గ్రామ మరియు మండలంలోని వివిధ గ్రామాల పరిరక్షణలో భాగంగా సిసి కెమెరాలు పని చేసే విధానం టీవీలో పర్యవేక్షించడానికి కొడిమ్యాల పోలీస్ స్టేషన్ ఎస్సై సందీప్ కుమార్కి రెడ్ స్టార్ ఫ్రెండ్స్ యూత్ కొడిమ్యాల సభ్యుల తరపున ఈ రోజు ఎల్ఈడీ టీవిని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్ స్టార్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఎస్సై మాట్లాడుతూ టీవీని అందించిన రెడ్ స్టార్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులకు గ్రామ ప్రజల తరఫున ధన్యవాదలు తెలియజేశారు.

### ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో బుధవారం సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా జరుపుకున్నారు. తీరొక్క పువ్వులతో బతుకమ్మలను అందంగా పేర్చి సాయంత్రం వేళలో గ్రామ కూడల్ల వద్ద పెట్టి రామ రామ రామ ఉయ్యాలో రామనే శ్రీరామ ఉయ్యాలో, ఒక్కేసి పువ్వేసి చందమామ ఒక్క జామూలాయే చందమామ అంటూ పాటలు పాడుతూ రాత్రి దాకా తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయం ఉట్టిపడేలా ఆడి పాడారు. తంగేడు, గునుగు, బంతి, కట్ల, చామంతి, పట్టు కుచ్చులు తదితర పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి పైన గౌరమ్మను ఉంచి దేవుడి ముందు పెట్టి మొక్కి కూడలి వద్ద ఉంచి మహిళలు అడిపాడీ సమీపంలోని చెరువులు,వాగులు కాలువల్లో బతుకమ్మలను నిమజ్జనం చేసి పోయి రా బతుకమ్మ పోయిరావమ్మ అంటూ సాగనంపి మహిళలు ఒకరికి ఒకరు సత్తు పిండి వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. జగిత్యాల రూరల్ మండలం పొలాస లలితామత ఆలయంలో ఫౌండరి ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప, ఉటూరి హరిత, పాంపట్టి సులోచన, ఉటూరి అర్చన, వనజ తదితరులు సాంప్రదాయా పద్ధతిలో బతుకమ్మ ఆడారు. అలాగే బుగ్గారం మండలం చిన్నపూర్, చందయ్యాపల్లె గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలను సంతోషాలతో జరుపుకున్నారు.

### మహిషాసుర మర్ధిని దేవి అలంకరణలో అమ్మవారి దర్శనం

**సూర్య,గొల్లపల్లి**



మండలంలోని భీమ్రాజు పల్లి అభయాంజనేయ స్వామి ఆలయంలో నిర్వహిస్తున్నటువంటి శరన్నవరాత్రి ఉత్సవాలలో పదో రోజు శ్రీ మహిషాసుర మర్ధిని దేవి మాత అలంకలో అమ్మవారి దర్శనం ఇచ్చారు. నలుపు రంగు చీరలో అమ్మవారిని అలంకరించగా అమ్మవారికి ఇష్టమైన వడపప్పు పానకం, గారెలు సాయంత్రం పులిహెూర, పాయసం, బెల్లం అన్నం నైవేద్యం సమర్పించారు. చిన్నారి చిట్టి తల్లులకు కౌమార పూజ, బ్రహ్మశ్రీ తిప్పర్తి సత్యచార్యులు కరకముల చేతుల మీదుగా భవాని దీక్ష స్వాములతో పూజలు చేశారు. చిన్నారి ఆద్య భరత నాట్యం అందరిని ఆకట్టుకుంది. శ్రీ దుర్గా దేవి సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మన కుమార్ చిన్నారి ఆద్యకు సన్మానం చేసి, శ్రీ అభయాంజనేయ స్వామి చిత్రపటాన్ని అందజేశారు. సాయంత్రం కుంకుమార్చన పూజలు, అమ్మవారికి మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు కన్నుల పండగ జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్, శ్రీ దుర్గా భవాని,సేవా సమితి వ్యవస్థాపకులు బొమ్మన కుమార్, దీక్ష స్వాములు, నిర్వాహకులు సింగారం మహేష్, కంది స్వామి, పొట్ట తిరుపతి, శ్రావణ్, మహేష్,రూపేష్, సందీప్, ఆకాష్, పవన్, పెద్దయ్య, సత్తయ్య పాల్గొన్నారు.

### నేడు కలెక్టరేట్లో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని సమీకృత కార్యాలయాల భవన సముదాయంలో గురువారం ఉదయం 10.30 గంటలకు మహాత్మా గాంధీ జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్టు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రవి కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, గాంధీజీ అభిమానులు కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

### పండగపూట లక్ష్మీపూర్లో విషాదం

**- ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి**

**సూర్య రామడుగు**



రామడుగు మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన గడ్డ శ్రీనివాస్ 55 మంగళవారం మధ్యాహ్నం తన పొలానికి విద్యుత్ మోటార్ పెట్టేందుకు గాయత్రీ కాలువలో బిగించిన పెట్టేందుకు వెళ్లారు. విద్యుత్ పంపు నీరు పోయకపోవడంతో గాయత్రి కాలువలో ఉన్న నీటిలో ఉన్న మోటార్ వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తుపడిపోయాడు. కుటుంబ సభ్యులు సాయంత్రం సమయంలో ఇంటికి రాకపోవడంతో కాలువ వద్దకు చూడగా కాలువ గట్టుపై చెప్పులు బట్టలు ఉండడంతో అనుమానంతో పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు వచ్చి కాలువలోకి గజ ఈతగాళ్లతో వెతకగా నీటిలోని మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య ఒక కుమారుడు కుమార్తె ఉన్నారు. దీంతో లక్ష్మీపూర్ గ్రామంలో కకుటుంబంలో పండుగ పూట విషాద నెలకొంది.

### రాజరాజేశ్వరి రూపంలో అమ్మవారి దర్శనం

**సూర్య ధర్మపురి**



దేవీ నవరాత్రులలో భాగంగా బుధవారం 10వ రోజు అమ్మవారు రాజరాజేశ్వరి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి అనుబంధ దేవాలయమైన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారికి బుధవారం ఉదయం నుండి వేద పండితులు, ఋత్వికులచే మహా సంకల్పము, పృద్వి కలశ, గణపతి పూజ, సప్తశతి పారాయణం, అమ్మవారికి చతుషష్టి పూజ, హారతి, మంత్రపుష్పములు, చండీ హెూమం, బలిహరణం, పూర్ణాహుతి తదితర కార్యక్రమాలను నిర్వహించారు. పదవరోజు అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం ఐదు గంటలకు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానములో పొన్నచెట్టు వాహనంపై శ్రీ స్వామివారినీ ఊరేగించారు. స్థానిక మహిళలు, ధర్మపురి పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

### షమీ పూజ ప్రాంతాన్ని పర్యవేక్షించిన జువ్వాడి కృష్ణారావు

**సూర్య కోరుట్ల టౌన్**



విజయదశమి సందర్భంగా నిర్వహించే ఉత్సవ కార్యక్రమం ఏర్పాట్లను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణారావు గురువారం పర్యవేక్షించారు నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని పురాతన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంతో పాటు సంఘం సమీపంలో ఉన్న షమీ పూజ నిర్వహించే ప్రాంతాన్ని సందర్శించి ఏర్పాట్లు పర్యవేక్షించారు. అలాగే ఈ నెల మూడున జరిగే షిరిడి సాయిబాబా పుణ్యతిథి సందర్భంగా పట్టణంలోని శిరిడి సాయి ఆలయాన్ని సందర్శించి ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతో పాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎత్తిరాజాం నర్సయ్య,పుప్పాల ప్రభాకర్, భూమారెడ్డి,ఆడేపు మధు, ఎంబేరి నాగభూషణం,నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్పింగ్ హ్యాండ్స్ సేవలు... అభినందనీయం...

**- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

హెల్పింగ్ హ్యాండ్స్ చేస్తున్న ప్రజాహిత కార్యక్రమాల్లో నేను సైతం భాగస్వామిగా మారతానని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఈ మేరకు బుధవారం కమాన్ పూర్ మండల కేంద్రంలో హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షుడు నారగోని సతీష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 29 నిత్యావసర సరుకులను పేదలకు అందజేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. హెల్పింగ్ హ్యాండ్స్ వారు ఇప్పటివరకు 80 లక్షల




రూపాయల వరకు సహాయ సహకారాలు అందించడం గొప్ప విషయమన్నారు. గత శివ రాత్రి పర్వదినం రోజున వంద మంది నిరుపేదలకు సహాయం చేసే కార్యక్రమం చేపట్టడం హర్షనీయమన్నారు. అలాగే ఇప్పటివరకు ఎందరో నిరుపేదలకు ఆపద కాలంలో సహాయ సహకారాలు అందించాలని వారి శ్రమ వృధా పోదని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు చేయుతనందించడంలో హెల్పింగ్ హ్యాండ్స్ మరింతగా ముందుండాలని సూచించారు. హెల్పింగ్ హ్యాండ్స్ చేసే సేవా కార్యక్రమాలకు మా వంతుగా సంపూర్ణ సహకారం ఉంటుందని వెల్లడించారు.

## దుర్గామాత ఆశీర్వాదంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

దుర్గామాత ఆశీర్వాదముతో పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలందరు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. బుధవారం పాండవుల గుట్ట సమీపంలో గల జగత్ మహా మునీశ్వర స్వామి ఆలయంలో వీరబ్రహ్మేంద్ర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన





దుర్గామాత ఉత్సవ విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డితో పాటు ఆయా గ్రామాల ఉత్సవ కమిటీలు ఎమ్మెల్యే విజయ రమణారావు, గోపగోని సారయ్య గౌడ్ను, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గాజన వేన సదయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లులను శాలువాలతో సత్కరించారు.అనంతరం మండల కేంద్రంలోని పాండవుల గుట్ట సమీపంలో నూతనంగా నిర్మించబోయే అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద వాటర్ ప్లాంట్ నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గాజన వేన సదయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, మార్కెట్ డైరెక్టర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రాజమల్లు ఆశయాలను కొనసాగించాలి

**- ఎమ్మెల్యే విజయ రమణారావు**

**- ఘనంగా బిరుదు రాజమల్లు జయంతి వేడుకలు**

**సూర్య-సుల్తానాబాద్**

పేద ప్రజల ఆశా జ్యోతి, ఆత్మబంధువు, బడుగు బలహీన వర్గాల ప్రియతమ నేత పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు ఆశయాలను కొనసాగించాలని



ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. బుధవారం స్వర్గీయ బిరుదు రాజమల్లు 75 జయంతి సందర్భంగా సుల్తానాబాద్ పట్టణంలోని రాజమల్లు కాంస్య విగ్రహానికి కుటుంబసభ్యులు, స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే విజయ రమణారావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విజయ రమణారావు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజక వర్గ అభివృద్ధికి కృషి చేసిన గొప్ప నాయకుడు, పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడిన వ్యక్తి బిరుదు రాజమల్లు అని కొనియాడారు. జయంతి సందర్భంగా మున్సిపల్ కార్మికులకు ఎమ్మెల్యే విజయరమణా రావు బట్టలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, కాంగ్రెస్ నాయకులు సాయిరి మహేందర్, కందుకూరి ప్రకాష్ రావు (పెద్దన్న) దన్నాయక దామోదర్ రావు, వేగోలం అబ్బయ్య గౌడ్, ముస్త్యాల రవీందర్, అమిరిశెట్టి రాజలింగం, పన్నాల రాములు, కళ్లేపల్లి జానీ, జర్నలిస్టులు సామల హరికృష్ణ, కొమురవెల్లి భాస్కర్, సామల రాజేంద్ర ప్రసాద్, బిరుదు అనిల్. బిరుదు సంతోష్. రత్నమాలతో పాటు పెద్ద సంఖ్యలో బిరుదు అభిమానులు పాల్గొన్నారు.

## అమ్మవారి దీవెనలు అందరిపై ఉండాలే...

**- దుర్గామాతలను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

దుర్గామాత అమ్మవారి దీవెనలు, ఆశీస్సులు అందరిపై ఉండాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వేడుకున్నారు. దేవి శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామంలోనీ హనుమాన్ ఆలయంలో, కమాన్ పూర్ గ్రామంలో సుభాష్ నగర్లో, కిష్టంపల్లె హనుమాన్ ఆలయంలో, బాపూజీ నగర్లో, గుండారం గ్రామంలో భవాని యూత్ ఆధ్వర్యంలో, రాజేంద్రనగర్లో, కమాన్ పూర్లో ఛత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన దుర్గామాతలను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గ ప్రజలు అమ్మవారి దీవెనలతో సంతోషంగా సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యే పుట్ట



మధూకర్ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, బీఆర్ ఎస్ మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, బీఆర్ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిందం తిరుపతి, మాజీ జడ్పీటీసీ మేకల సంపత్ యాదవ్, ఏ. ఎం.సీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మిమల్లు, పెంచికల్ పేట్ మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్, జూలపల్లి మాజీ ఉప సర్పంచ్ పోలుదాసరి సాయి కుమార్, నాయకులు తోట రాజ్ కుమార్, పెండ్లి నారాయణ, పల్లె నారాయణ,పొట్ల సతీష్, పోలుదాసరి వినోద్, కొలిపాక శంకర్, అనవేన భూమయ్య, చొప్పరి శ్రీనివాస్, ఎలబోయిన రామ్మూర్తిలతో పాటు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత దీవెనతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి

**- రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



దుర్గామాత దీవెనలతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి అని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. కమాన్ పూర్ మండలంలోని పలు దుర్గామాత విగ్రహాలను దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఇందులో కిష్టంపల్లె హనుమాన్ దేవాలయం, చత్రపతి శివాజీ యూత్, సుభాష్ యూత్, వేణుగోపాల స్వామి, ఆదర్శనగర్లలో ఏర్పాటు చేసిన దుర్గామాతలను దర్శించుకుని పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మంథని నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, అమ్మ వారి దీవెనలు ప్రజలందరిపై ఉండాలని, పంటలు సుభిక్షంగా పండాలని కోరుకున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత మండపాల నిర్వహకులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించడానికి కృషి చేయాలి

**-ఏపిఎ జిఎం కొలిపాక నాగేశ్వరరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించడానికి ఉద్యోగులందరు కృషి చేయాలని ఏపిఎ జిఎం కొలిపాక నాగేశ్వం రావు అన్నారు. సెప్టెంబర్ నెల బొగ్గు ఉత్పత్తి వివరాలను అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వర రావు బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. వారు మాట్లాడుతూ అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ కు సెప్టెంబర్ నెలలో నిర్దేశించిన 1.60 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 0.15 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించడానికి కృషి చేయాలని అన్నారు. సింగరేణీయులకు, వారి కుటుంబ సభ్యులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్జీ-3 డివిజన్లో 70 శాతం బొగ్గు ఉత్పత్తి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెప్టెంబర్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలియ జేశారు. వారు మాట్లాడుతూ సెప్టెంబర్ నెలలో రామగుండం-3 ఏరియాకు నిర్దేశించిన 4.40 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 3.10 లక్షల టన్నులు అనగా 70 శాతం బొగ్గు ఉత్పత్తి తో పాటు, నిర్దేశించిన 9.50 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి)వెలికితీత లక్ష్యానికి గాను, 14.06 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 148 శాతం ఓ.బి (మట్టి) వెలికి తీయడం జరిగిందని, అదేవిధంగా 4.14 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. తదుపరి గనుల వారిగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ సెప్టెంబర్ నెలలో ఓ.సి.పి-1 గనికి నిర్దేశించిన 2.40 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 1.20 లక్షల టన్నులు అనగా 50 శాతం, ఓ.సి.పి-2 గనికి నిర్దేశించిన 2.00 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 1.90 లక్షల టన్నులు అనగా 95 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కూడా లక్ష్యానికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయడానికి తగిన చర్యలు తీసుకుంటూ విధులు నిర్వహించాలని కోరారు. ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించడానికి కృషి చేయాలన్నారు. వర్ష కాలానికి అనుగుణంగా తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. సింగరేణియులకు,వారి కుటుంబ సభ్యులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రొఫెసర్ డా. బంగారి స్వామికి ఆసియా టుడే వారి
# ఇండో-యుకె గ్లోబల్ హెల్త్ కేర్ లీడర్ అవార్డ్

**సూర్య కరీంనగర్**

ఎంతో ప్రతిష్ఠాత్మకమైన ఆసియా టుడే వారి ఇండో-యుకె గ్లోబల్ హెల్త్ కేర్ లీడర్ అవార్డ్ 2025 ను రెనే వైద్య సంస్థల అధినేత ప్రొఫెసర్ డాక్టర్ బంగారి స్వామి లండన్ పార్లమెంట్ లో జరిగిన కార్యక్రమంలో అందుకున్నారు. ప్రతి సంవత్సరం ఈ అవార్డ్ కోసం ఆసియా టుడే సంస్థ వారు ప్రపంచవ్యాప్తంగా వైద్యరంగంలో అత్యున్నత సేవలు అందించిన వారిని ఎంపిక చేసి లండన్ పార్లమెంట్‌లో ఈ అవార్డును ప్రధానం చేస్తారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ డాక్టర్ బంగారి స్వామి మాట్లాడుతూ ఈ అవార్డ్ తో తన బాధ్యత ఇంకా పెరిగింది అని వైద్యం అంటే కేవలం ఒక వృత్తి మాత్రమే కాదని ఒక సామాజిక బాధ్యత అని అన్నారు. తాను ఈ అవార్డ్ సాధించడం వెనుక తన శ్రీమతి డా.బంగారి రజనీ ప్రియదర్శిని సహకారం, కుటుంబ



ప్రోత్సాహం, హాస్పిటల్ సిబ్బంది కృషి ఎంతో ఉంది అని ఈ సందర్భంగా వారందరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని అన్నారు.గత రెండు దశాబ్దాలుగా సుమారు అరవై ఐదు వేలకు పైగా శస్త్రచికిత్సలు చేసిన అనుభవం, ఎంతో మంది ప్రాణాలు కాపాడిన తృప్తి ఉందని అన్నారు.రెనే హాస్పిటల్ వారు సేవా కార్యక్రమాలలో భాగంగా ప్రతి సంవత్సరం తన తల్లిగారైన కీర్తి శేషులు బంగారి లక్ష్మీ స్మారకార్థం పది మందికి పూర్తి ఉచితంగా కీలు మార్పిడి ఆపరేషన్లు నిర్వహిస్తామని అన్నారు. వచ్చే అక్టోబర్ నెలలో ఉత్తర తెలంగాణాలో మొట్టమొదటిసారిగా రోబోటిక్ ద్వారా కీలు మార్పిడి శస్త్రచికిత్సను పరిచయం చేస్తున్నామని దీని ద్వారా ఈ ప్రాంత ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. కరీంనగర్ నగరం ఇప్పుడు అత్యంత వేగంగా ప్రపంచ స్థాయి హెల్త్ కేర్ హబ్ గా ఎదుగుతున్న నగరం. హైదరాబాద్ తర్వాత టైప్ 2 నగరాల్లో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలకు కరీంనగర్ ఇప్పుడు కేర్ ఆఫ్ అడ్రస్‌గా మారింది. ఆధునిక వైద్య సేవలకోసం హైదరాబాద్ లాంటి మెట్రో నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా రాబోయే రోజుల్లో వైద్య రంగంలో వచ్చే ప్రతి అత్యాధునిక విప్లవాత్మక మార్పును రెనే హాస్పిటల్ లో తీసుకురావడంలో తాము ఎప్పుడు ముందుంటామని అన్నారు.

# ఎన్నికల జోరు... దసరా ఉత్సాహం...
## - గెలుపు కోసం నేతల కసరత్తు

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండల పరిధిలోని గ్రామాలలో స్థానిక ఎన్నికల వాతావరణ దసరా సంబరాలతో పాటు ఎన్నికల షెడ్యూల్ ప్రకటన గ్రామీణ ప్రాంతాల్లో జోష్ నింపింది. గెలుపే లక్ష్యంగా రాజకీయ నాయకులు, కుల సంఘాలు ఇప్పటి నుంచే ఆఫర్లతో సిద్ధమవుతున్నారు. ఎన్నికల షెడ్యూల్, రిజర్వేషన్లు ఖరారైన నేపథ్యంలో పలు గ్రామాల్లో నాయకులు కుల పెద్దలతో చర్చలు జరుపుతూ, ఓటర్లను ఆకర్షించేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. దసరా పండుగ సందర్భంగా గ్రామాల్లో మద్యం, మాంసం పంపిణీకి నాయకులు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. కొన్ని ప్రాంతాల్లో కుల సంఘాలకు ఆర్థిక ఆఫర్లు,



బహుమతులు అందిస్తూ ఓటర్ల మద్దతు కూడగట్టే ప్రయత్నాలు సాగుతున్నాయి. "తమ్మీ, మన కుల పెద్దలతో మాట్లాడు... దసరాకు యాటను కొని స్తాం" అంటూ కొందరు నాయకులు యువతను ఆకర్షిస్తున్నారు. ఈ ఎన్నికల్లో గెలుపు కోసం ప్రతి గ్రామంలోను రాజకీయ కసరత్తు జోరందుకుంది. కొందరు నాయకులు ఓటర్లను ఆకర్షించేందుకు ఆర్థిక సాయం, ఉచిత బహుమతులు, పండుగ సందర్భంగా ఆహార పదార్థాల పంపిణీ పై దృష్టి సారించారు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో రాజకీయ హడావిడి, దసరా ఉత్సాహం కలిసి ప్రత్యేక వాతావరణాన్ని సృష్టిస్తున్నాయి. ఈ ఎన్నికలు... దసరా కలిసి రావడంతో గ్రామీణ ప్రాంతాల్లో రాజకీయ చైతన్యం మరింత పెరిగింది. నాయకులు ఓటర్లను సమీకరించేందుకు వివిధ వ్యూహాలు రచిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీల మధ్య పోటీ మరింత ఉధృతంగా మారనుంది.

## మానకొండూర్ ఎంపీఓగా సతీష్ రావు బాధ్యతలు స్వీకరణ

**సూర్య-మానకొండూర్**



మానకొండూరు మండల పంచాయత్ అధికారిగా సాగి సతీష్ రావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు.మానకొండూరు మండల పంచాయత్ అధికారిగా ఉన్న కిరణ్ కుమార్ డిప్యూటేషన్‌పై హుజురాబాద్‌కు బదిలీపై వెళ్లారు. హుజురాబాద్ మండలం పంచాయతీ అధికారిగా ఉన్న సాగి సతీష్ రావు మానకొండూరులో బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా మానకొండూర్ ఎంపీడీవో వరలక్ష్మి, కార్యాలయ సిబ్బంది ఈ-పంచాయతీ ఆపరేటర్లు పంచాయతీ కార్యదర్శులు కొత్తగా నియమాకమైన సతీష్ రావుకి శుభాకాంక్షలు తెలిపారు.

## మహిళ అనుమానాస్పద మృతి

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండలం, రేకొండ గ్రామంలోనక్క లచ్చవ 50 సంవత్సరాలు అనే మహిళ అనుమానాస్పద మృతి. బంధువుల కథనం ప్రకారం మృతురాలి భర్త నక్క కొమురయ్య కథనం ప్రకారం నా భార్య లచ్చవ్వ, కరీంనగర్ వెళ్లి సెల్ ఫోన్ కొనుకొని రమ్మనదనీ, వెళ్లి మధ్యాహ్నం 2 గంటలకు వచ్చి, నా భార్య లచ్చవ్వ గురించి వెతికితే గ్రామంలో ఎక్కడ కనబడలేదని ఆయన అన్నారు. రాత్రి మళ్ళీ ఉదయం 3 గంటలకు తన సొంత ఇంటికి వచ్చి చూసేసరికి ఉరి వేసుకొని అనుమానాస్పదంగా మృతి చెందిందని ఆయన పోలీసులతో తెలిపాడు. భర్త, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం కేసు నమోదు చేస్తూ, పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించామని చిగురుమామిడి ఎస్సై ఆర్ సాయికృష్ణ తెలిపారు.

## ఎన్జీవో సంఘం ఆధ్వర్యంలో పలువురికి సన్మానం

**సూర్య కరీంనగర్**



తెలంగాణ ఎన్జీవో సంఘం జిల్లా సంఘం అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కిరణ్‌కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు ఉద్యోగులు, సంఘ సభ్యుల సమక్షంలో ఘనంగా నిర్వహించబడ్డాయి.మల్కా రాజేశ్వరరావు పదవీ విరమణ సందర్భంగా ఆయన సేవలను గుర్తుచేసుకుంటూ ప్రసంగకులు శ్లాఘించారు.అగ్రికల్చర్ శాఖలో ఏవోలగా పదోన్నతి పొందిన అధికారులకు సన్మానాలు నిర్వహించారు.ఈ వేడుకలకు కరీంనగర్ టి ఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత వహించగా రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోలు రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ ముఖ్య అతిథిగా హాజరైనారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన టీఎన్జీవోలు జిల్లా అధ్యక్షులు, ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంగెం లక్ష్మణరావు, గేజిటేడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్ గౌడ్, కార్యదర్శి అరవింద్ రెడ్డి, నాయకులు నాగుల నరసింహ స్వామి, రాగి శ్రీనివాస్, గూడ ప్రభాకర్ రెడ్డి, సర్దార్ హర్మీందర్ సింగ్, హరికృష్ణ, బల్వీర్ సింగ్, మారుపాక రాజేష్ భరద్వాజ్, ఒంటెల రవీందర్ రెడ్డి, ఏవి రాజేశ్వరరావు తదితరులతోపాటు మహిళా నాయకులు ఇరుమల్ల శారద, సునిత, నాయకులు కొండయ్య వెంకట్ రెడ్డి, అజ్గర్ అలి, కరుణాకర్, లవకుమార్, నారాయణ, గిరిధర్ రావు, బోనాల రవి, పుర్ణచందర్ రెడ్డి, సత్యం, తిరుపతి, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కోట రామస్వామి, కార్యదర్శి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మహా అన్నదానం

**సూర్య, వీణవంక**

వీణవంక మండలంలోని బేతిగల్ గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో నవదుర్గ సేవ సమితి ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం శ్రీ మహిషాసుర మార్థిని అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఈ



సందర్భంగా అర్చకులు లక్ష్మీ నరసింహచార్యులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నవదుర్గ సేవా సమితి కమిటి సభ్యులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ ఆలయంలో చోరీకి గురైన గుడి గంటలు

**సూర్య, ఇల్లందకుంట**

ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో గల రేణుక ఎల్లమ్మ ఆలయంలో గుడిగంటలు చోరీకి గురైన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. గుర్తు తెలియని దొంగలు సిరిసేడు గ్రామ శివారులోని రేణుక ఎల్లమ్మ ఆలయంలో దాదాపు రూ.10, 000 విలువ గల ఇత్తడి, కంచుతో చేసిన గుడి గంటలను దొంగలించడం జరిగిందని గీత పరిశ్రమిక సంగం అధ్యక్షులు దేషిని మహేష్ ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ నందు పిర్యాదు ఇవ్వడంతో ఎస్సై క్రాంతి కుమార్ విచారణ చేపట్టారు.

## పేరు మార్పు

నేను అనగా SRIDHAR SUVARNA s/o. KISTAIAH, ఇంటి నెం. 16-1-141/బి, హనుమండ్లపాలె,మోతుకులగూడెం, జమ్మికుంట మండలము, కరీంనగర్ జిల్లా వాస్తవ్యుడను. నేను నా యొక్క పేరు మరియు నా యొక్క తండ్రి పేరును తెలంగాణ రాజ పత్రము నెం. 445 తేది. 26-08-2026 ప్రకారం మార్చుకున్నాను. కాగా ఇప్పటినుండి SUVARNA SRIDHAR SHARMA ,S/O. SUVARNA KISTAIAH SHARMA గా పిలువగలరు.

## గమనిక

క్లాసీఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## శ్రీ మహిషాసురమర్ధిని అవతారంలో అమ్మవారు

**సూర్య కరీంనగర్**



శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మహాశక్తి దేవాలయంలో పదవ రోజు బుధవారం, మహర్నవమి సందర్భంగా శ్రీ మహిషాసురమర్ధిని అవతారంలో శ్రీ మహాదుర్గ అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారు, శ్రీ అనంత నాగేంద్ర స్వామివారు, శ్రీ మహాలక్ష్మీ, శ్రీ మహాసరస్వతి అమ్మవార్ల ప్రత్యేక అలంకరణ చేసారు.

## "కోడ్"కు లోబడి రాంలీలా వేడుక
### - ఉత్సవ కమిటీ చైర్మన్ కుంట రాజేందర్ రెడ్డి

**సూర్య తిమ్మాపూర్**

స్థానిక సంస్థలకు సంబంధించిన ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ పంచాయతీ పరిధిలోని ఎల్ఎండీ కాలనీలో విజయదశమి సందర్భంగా గురువారం రాంలీలా వేడుకలను మహాత్మానగర్ గ్రామశాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ చైర్మన్ కుంట రాజేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.గతంలో మాదిరిగా ఆర్భాటాలకు పోకుండా ప్రస్తుతం అమలులో ఉన్న స్థానిక సంస్థల ఎన్నికల కోడ్‌కు లోబడి పరిమితంగా ఉత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. మండల ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

## ఘనంగా దుర్గామాత ఊరేగింపు

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంలో దుర్గామాత ఊరేగింపు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వీణవంక మండల కేంద్రంతో పాటు నర్సింగాపూర్, వల్భాపూర్ గ్రామాల్లో నవరాత్రులు ముగించుకొని అమ్మవారిని పురవీధుల గుండా డప్పుచప్పుళ్ళ మధ్య కోలాట బృందాల మధ్య ఊరేగింపుగా వీణవంకలో యుప్ టివి అధినేత పాడి ఉదయనందన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గాదేవి అమ్మవారికి గ్రామ ప్రజలు స్వాగతం పలుకుతూ నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హుజురాబాద్‌లో దసరా వేడుకలకు ఏర్పాట్లు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలో గురువారం జరిగే దసరా పండుగ వేడుకలకు మున్సిపాలిటి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ప్రతి ఏడాది జరిగినట్లుగానే ఈ ఏడాది కూడా మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది భారీ ఏర్పాట్లు చేశారు. దసరా పండుగ రోజున ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకొని వచ్చి మైదానంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై వేద బ్రాహ్మణులు పూజలు చేయడానికి ఏర్పాట్లు జరిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం కోసం రావణాసుర వద కోసం అన్ని ఏర్పాట్లు చేశారు. వేలాదిగా ప్రజలు తరలివచ్చి వీక్షించడానికి వీలుగా మైదానంలో భారీకేడ్లు ఏర్పాటు చేశారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా రంగురంగుల విద్యుత్ దీపాలతో ఫ్లడ్లైట్లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ భూపాల్ రెడ్డి, ఆర్ఐ కిరణ్, సిబ్బంది ప్రతాప రాజు, అరెల్లి రమేష్, అనిల్, సుధీర్ పాల్గొన్నారు.

























# విజయాల దశమి..
# ఈ దసరా..







**- శుభ శకునం.. శుభ కార్యాలకు శ్రీకారం..**

దసరా పండుగ రోజున వ్యాపారాలు, దుకాణాలు, నూతన పనులు ప్రారంభిస్తే శుభాలు జరుగుతాయని భావిస్తారు. వస్తువులు కొనుగోలు చేసినా శుభ శకునంగా చూస్తారు. అలాగే కొత్త అల్లుళ్లకు సైతం దసరా రోజున నూతన వాహనాలు కొనుగోలు సంప్రదాయంగా వస్తోంది. దసరా రోజు ప్రారంభించిన దుకాణాలు, కొనుగోలు చేసిన వస్తువులకు ఎలాంటి అరిష్టాలు జరుగకుండా, శుభ ప్రాయంగా ఉంటుందని ప్రజలు విశ్వసిస్తారు. వాహనాలు, యంత్రాలను సైతం కొనుగోలు చేసి పూజలు నిర్వహిస్తారు.

**- జమ్మి చెట్టు, షమీ పూజ ప్రత్యేకత..**

దసరా అంటేనే ముఖ్యంగా జమ్మి చెట్టు వద్ద షమీ పూజ నిర్వహించి తల్లిదండ్రుల, గురువుల, పెద్దల ఆశీర్వాదం తీసుకుంటారు. ద్వాపర యుగంలో ధర్మ విజయం కోసం పాండురాజు పుత్రులు పంచపాండవులు జమ్మిచెట్టు పత్రాలను బంగారంగా భావించి తల్లిదండ్రులు, బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులకు పరస్పరం ఇచ్చిపుచ్చుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకోవడం ఆచారం. దశమి రోజున పిల్లలు, పెద్దలు నూతన వ స్త్రాలు ధరించి సాయంత్రం నక్షత్రదర్శనం విజయ సమయంలో శమీవృక్షం వద్ద గల అపరాజితా దేవిని పూజించి శ్లోకపఠనంతో ప్రదక్షిణలు చేస్తుంటారు. తల్లిదండ్రులు, సోదరి, సోదరుల దీవెనలు, ఆశీస్సులు తీసుకుంటారు.

**- విజయాలకి ప్రతీకగా నిలిచే పండుగ.**

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే పండుగే విజయ దశమి. గురువారం దసరా పండుగను ప్రజలు ఘనంగా జరుపుకోనున్నారు. కొత్త దుస్తులు ధరించి, జమ్మి వృక్షానికి పూజలు చేసి, పాల పిట్టను వీక్షించనున్నారు. విజయ దశమి పర్వదినం ఉత్తమ మూహుర్తంగా విజయాలను చేకూర్చే పండుగగా భావిస్తారు. విజయ దశమి రోజున వాహనాలకు, కొత్త వస్తువులకు పూజలు చేయడం, కొత్తగా వ్యాపారాలను ప్రారంభించడం ఆనవాయితీగా వస్తుంది. జమ్మి చెట్టుకు పూజలు చేసి తల్లిదండ్రుల ఆశీస్సులు తీసుకుంటారు.




## పురాణాల నుంచి దసరాకి ఎంతో ప్రాముఖ్యిత.

**- నిట్టూరి అంబరీ శర్మ "వేద బ్రాహ్మణులు".**

పురాణాల నుంచి దసరాకు ఎంతో ప్రాధాన్యత ఉంది. పాండవులు చెడుపై విజయం సాధించిన రోజున శమీ వృక్ష పూజ నిర్వహిం చడం వల్ల అందరికీ విజయాలే జరుగుతాయి. విజయానికి ప్రతీకగా నిలిచే విజయదశమి రోజు అందరూ కలసి పాత శత్రుత్వాన్ని వీడి కలిసిమెలిసి సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలి. పాండవులు విజయం సాధించిన రోజున జమ్మి చెట్టుకు పూజ నిర్వహించడం వల్ల అన్ని విజయాలే జరుగుతాయని మన సాంప్రదాయం..









































మిత్రులకు శ్రేయోభిలాషులకు
నాయకులకు
ప్రజాప్రతినిధులకు
అధికారులకు ప్రజలకు
సద్దుల బతుకమ్మ,దసరా,దీపావళి
శుభాకాంక్షలు
ఇరుగురాల భూమేశ్వర్


మిత్రులకు శ్రేయోభిలాషులకు
నాయకులకు
ప్రజాప్రతినిధులకు
అధికారులకు ప్రజలకు
సద్దుల బతుకమ్మ, దసరా, దీపావళి
శుభాకాంక్షలు
చిలువేరు రమేష్


మిత్రులకు
శ్రేయోభిలాషులకు నాయకులకు
ప్రజాప్రతినిధులకు,
అధికారులకు ప్రజలకు
సద్దుల బతుకమ్మ, దసరా, దీపావళి
శుభాకాంక్షలు
శివరామకృష్ణ


TELANGANA STATE SOFT BASEBALL ASSOCIATION
దసరా శుభాకాంక్షలు
సతీష్


మిత్రులకు, శ్రేయోభిలాషులకు
నాయకులకు,
ప్రజాప్రతినిధులకు, అధికారులకు ప్రజలకు
సద్దుల బతుకమ్మ, దసరా, దీపావళి
శుభాకాంక్షలు
నలువాల సంజీవ్


మిత్రులకు శ్రేయోభిలాషులకు
నాయకులకు
ప్రజాప్రతినిధులకు
అధికారులకు ప్రజలకు
సద్దుల బతుకమ్మ, దసరా, దీపావళి
శుభాకాంక్షలు
గుజ్జుల రాజిరెడ్డి


మల్లన్నపల్లి
గ్రామ ప్రజలకు
దసరా, దీపావళి
శుభాకాంక్షలు
గంధం రవీందర్
కాంగ్రెస్ నాయకులు


మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ప్రజా ప్రతినిధులకు
విజయదశమి
శుభాకాంక్షలు
దాగ్గలి శ్రీధర్


మిత్రులకు శ్రేయోభిలాషులకు
నాయకులకు
ప్రజాప్రతినిధులకు
అధికారులకు ప్రజలకు
దసరా, దీపావళి
శుభాకాంక్షలు
రాచకొండ చంద్రమోహన్


మిత్రులకు శ్రేయోభిలాషులకు
నాయకులకు ప్రజాప్రతినిధులకు
అధికారులకు ప్రజలకు
సద్దుల బతుకమ్మ,
దసరా,దీపావళి
శుభాకాంక్షలు
కొక్కెర మల్లేష్ యాదవ్


మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
నాయకులకు,
ప్రజాప్రతినిధులకు
అధికారులకు ప్రజలకు
సద్దుల బతుకమ్మ,దసరా,దీపావళి
శుభాకాంక్షలు
మాలోత్ లక్ష్మి


సద్దుల బతుకమ్మ దసరా శుభాకాంక్షలు
Sree PRAGATHI
HIGH SCHOOL- English medium
K.ABHINAYA
SSC(2024-25)TOPER
M. MANUSRI
NAVODHAYA SEATS GOT IN 9TH CLASS
O.HARSHAVARDHAN
శ్రీ ప్రగతి హైస్కూల్
9866293442


సద్దుల బతుకమ్మ దసరా శుభాకాంక్షలు
BRILLIANT
MODEL SCHOOL E/M
Play Way Method for NURSERY, LKG & UKG
తోట కిరణ్‌కుమార్
కరస్పాండెంట్
బ్రిలియంట్ మోడల్ స్కూల్
గ్రా॥ మం॥ రామడుగు
జి॥ కరీంనగర్


కరీంనగర్ ప్రజలకు
బతుకమ్మ
దసరా దీపావళి
శుభాకాంక్షలు
గుంజపడుగు హరిప్రసాద్


సద్దుల బతుకమ్మ దసరా శుభాకాంక్షలు
Cell: 9989539761
SRI RAJARAJESHWARA
LOLAKSHI
MAKEUP STUDIO & TRAINING ACADEMY
Beside: Tapovan School, Bypass Road, Jagtial - 505327


దసరా, దీపావళి శుభాకాంక్షలు
వెంకటేశ్వర భారత్ గ్యాస్ ఏజెన్సీస్


మిత్రులకు శ్రేయోభిలాషులకు
నాయకులకు
ప్రజాప్రతినిధులకు
అధికారులకు ప్రజలకు
దసరా, దీపావళి
శుభాకాంక్షలు
బొల్లవేణి రమేష్


మిత్రులకు శ్రేయోభిలాషులకు
నాయకులకు
ప్రజాప్రతినిధులకు
అధికారులకు ప్రజలకు
దసరా, దీపావళి
శుభాకాంక్షలు
KVN రెడ్డి


దసరా, దీపావళి శుభాకాంక్షలు
అయ్యన్నగారి సత్యారెడ్డి రాజిరెడ్డి


మిత్రులకు శ్రేయోభిలాషులకు
నాయకులకు
ప్రజాప్రతినిధులకు
అధికారులకు ప్రజలకు
దసరా, దీపావళి
శుభాకాంక్షలు
ఏళ్ల బాల్‌రెడ్డి
కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు


మిత్రులకు శ్రేయోభిలాషులకు
నాయకులకు
ప్రజాప్రతినిధులకు
అధికారులకు ప్రజలకు
దసరా, దీపావళి
శుభాకాంక్షలు
ఎండబెట్ల ప్రసాద్.
జగిత్యాల జిల్లా ఎస్సీ
ఎస్టీ అట్రాసిటీ కమిటీ
మాజీ సభ్యులు.


మిత్రులకు శ్రేయోభిలాషులకు
నాయకులకు
ప్రజాప్రతినిధులకు
అధికారులకు ప్రజలకు
దసరా, దీపావళి
శుభాకాంక్షలు
సాంబార్ గంగాధర్
మలిదశ తెలంగాణ
ఉద్యమ నాయకుడు


మిత్రులకు
శ్రేయోభిలాషులకు
నాయకులకు
ప్రజాప్రతినిధులకు,
అధికారులకు ప్రజలకు
దసరా, దీపావళి
శుభాకాంక్షలు
సిరిపాక దేవరాజు


సద్దుల బతుకమ్మ దసరా
శుభాకాంక్షలు
GEETHANJALI MODEL SCHOOL
NURSERY TO 7th (E/M)
Vill: Rudraram, Mdl: Ramadugu, Dist: Karimnagar


దసరా, దీపావళి శుభాకాంక్షలు
GAYATHRI
JUNIOR COLLEGE
Right Choice for Bright Students...
State Top Marks in IPE 2025 Results
COURSES
Day & Residential
Christian Colony, PEDDAPALLI- 505172


"దసరా" & "దీపావళి" శుభాకాంక్షలు..
SSC-2025
568
562
560
అక్షర హైస్కూల్


సద్దుల బతుకమ్మ దసరా శుభాకాంక్షలు
సద్దుల బతుకమ్మ, దసరా, దీపావళి
శుభాకాంక్షలు
వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం


విజయదశమి
శుభాకాంక్షలు
MDR
గుడురి లక్ష్మణ్

# అల్ సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో 35వ అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

వయో వృద్ధులకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ఆసరాగా ఉందని, వయోవృద్ధుల సంరక్షణ చట్టాన్ని పకడ్బందీగా అమలుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేయడం పట్ల సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో 35 వ అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 12 మంది నిరుపేదలకు నూతన వస్త్రాలు, దుప్పట్లు,టవల్స్ హరి ఆశోక్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. అలాగే వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన 12 మంది సీనియర్ సిటీజేన్స్ మిర్యాల రాజన్న పెంబట్ల, తోట రాజాకిషన్,మోతె మదన్ మోహన్ రావు, ఫీల్డ్ ఆఫీసర్ కొండయ్య,సఖీ కేంద్రం అడ్మినిస్ట్రేటర్ కే.లావణ్య,ఎలమిల్ల సత్తయ్య,వావిలాల రమాకాంత్,మహమ్మద్ జాఫర్,మాజీ మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ శ్రీనివాస్,కొక్కుల ఆంజనేయులు,బట్టు లక్ష్మన్ రాజులను మెమోంటోలు, శాలువాలతో సన్మానించారు. అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లాలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్,కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి,మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్ లు వృద్ధుల నిరాదరణ కేసుల పరిష్కారంలో రాష్ట్రంలో నెంబర్ వన్ గా నిలిచారన్నారు. వయోవృద్ధులైన తల్లిదండ్రులని నిరాదరిస్తే 3 నెలల జైలు శిక్ష తో పాటు జరిమాన ఆర్డీవో విధిస్తారని, ఆస్తులు రిజిస్ట్రేషన్ చేసుకుంటే తిరిగి తల్లిదండ్రుల పేరిట కలెక్టర్ కు మార్చే అధికారం ఉందని వయోవృద్ధుల చట్టంలోని అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెల్మల ప్రకాష్ రావు,ఉపాధ్యక్షులు పి.హన్మంత్ రెడ్డి,ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి.ఆశోక్ రావు, కే.సత్యనారాయణ,సఖీ కేంద్రం అడ్మినిస్ట్రేటర్ లావణ్య,ఫీల్డ్ ఆఫీసర్ కొండయ్య, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్,కార్యదర్శి దుబ్బేశం, గొల్లపల్లి అధ్యక్షుడు వీరారెడ్డి,మెట్ పల్లి అధ్యక్షుడు వొజ్జెల బుచ్చిరెడ్డి,మహిళా జేఏసీ నాయకురాల్లు జలజ, కరుణ, జిల్లా, డివిజన్, మండలాల సీనియర్ సిటీజేన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.



# విజయదశమి అందరికి విజయాలు చేకూర్చాలి

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**- పోలీస్ కార్యాలయంలో ఆయుధ, వాహన పూజలు**

**సూర్య జగిత్యాల**



విజయదశమి పండుగ ప్రజలకు అన్ని రంగాలలో విజయం చేకూర్చాలని ఎస్పీ అశోక్ కుమార్ ఆకాంక్షించారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని ఆర్మడు రిజర్వ్ విభాగంలో ఆయుధ పూజ, వాహన పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ దుర్గామాత ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయదశమి పర్వదినోత్సవం అందరికి సుఖ సంతోషాలు కలిగించాలని ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు సిబ్బందికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పూజా కార్యక్రమాలలో డిఎస్పీ లు వెంకటరమణ,రఘు చందర్,రాములు, వెంకటరమణ, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు కిరణ్ కుమార్,వేణు,సైదులు, ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, ఆరిఫ్ అలీ ఖాన్, రఫీక్ ఖాన్, శ్రీధర్, ఎస్ఐ లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీల్ చైర్ అందజేత

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం వల్భాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద మహిళ మారముల్ల మంగమ్మ భర్త సమ్మయ్య పక్షవాతంతో బాధపడుతూ ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ నేత ను సంప్రదించగా ఆలయ ఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ అధికారి చొరవతో బుధవారం ఆమెకు వీల్ చైర్ ను అందించడం జరిగింది. గడిచిన పది సంవత్సరాల నుండి ఆలయ ఫౌండేషన్ ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాలలో సేవా కార్యక్రమాలు చేస్తుండగా విద్యా, వైద్యం, ఉపాధి కార్యక్రమాలు, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు, తలసేమియా వ్యాధి చిన్నారుల కోసం రక్తదాన శిబిరాలు, ఉచిత కంటి శిబిరాలు, హరితహరం, వికలాంగులకు జైపూర్ ఫుట్ ను అందించడం జరుగుతుంది. మధ్యప్రదేశ్ రాష్ట్రం కేడర్ లో విధులు నిర్వహిస్తూ జన్మభూమి పై సేవ చేయడం చాలా హర్షణీయం అని పలువురు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ నేత, జీడి దేవేందర్, అందె కుమార్, మారముల్ల అంజి, ప్రభు పాల్గొన్నారు.

# అన్నపూర్ణ అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ మండలం నగునూర్‌లోని పరివార సమేత శ్రీదుర్గాభవానీ ఆలయంలో దుర్గాభవానీ శరన్నవరాత్రులు వైభవంగా జరుగుతున్నాయి. నవరాత్రులలో పదవ రోజైన బుధవారం దుర్గాభవానీ అమ్మవారు అన్నపూర్ణ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు, ఆలయ ప్రధానార్చకులు పవనకష్ణ శర్మ అమ్మవారికి ప్రత్యేక హారతులిచ్చి పూజలు నిర్వహించారు. చతుష్ష్యుపచార పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని చీరేసారే పెట్టి ఓడిబియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. చండీహెూమం పూర్ణహుతి కార్యక్రమాన్ని నిర్వహించి అమ్మవారికి గంగా హారతులిచ్చారు. అమ్మవారి సన్నిధిలో మహిళలు సౌందర్యలహరి పారాయణం చేశారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి బాధ్యులు వేములవాడ ద్రోణాచారి, నీరుమల్ల తిరుపతి, మాజీ కార్పోరేటర్లు వంగళ శ్రీదేవి, అన్నప్రసాద ట్రస్టు బ్యాధ్యులు పల్లెర్ల శ్రీనివాస్, తొడుపునూరి వేణుగోపాల్, పడకంటి వినోద్ కుమార్, మోటూరి అంజనేయులు భక్తులు పాల్గోన్నారు.

# పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో ఘనంగా దసరా వేడుకలు

**- ఆయుధ మరియు వాహన పూజల్లో పాల్గొన్న కరీంనగర్ పోలీస్ కమీషనర్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కమీషనరేట్ కేంద్రంలోని పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు దసరా పండగ సందర్భంగా నిర్వహించిన ఆయుధ , జమ్మి , వాహన పూజా కార్యక్రమాల్లో పోలీసు కమీషనర్ గౌష్ ఆలం ఐపిఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసు కమీషనర్ మాట్లాడుతూ కమీషనరేట్ ప్రజలకు దసరా పండగ శుభాకాంక్షలు తెలిపారు. కమీషనరేట్ ప్రజలంతా, ఆయురారోగ్యాలతో ఉండాలని పోలీసు కమీషనర్ గౌష్ ఆలం ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ(ఏ.ఆర్.) భీం రావు, ఏసీపీలు విజయ్ కుమార్ రిజర్వు ఇన్స్పెక్టర్లు లు రజినీకాంత్, జానీమియా, శ్రీధర్ రెడ్డి , కిరణ్ కుమార్, సిఐలు శ్రీనివాస్, రాంచందర్ రావు, సృజన్ రెడ్డి, బిల్లా కోటేశ్వర్ , సరిలాల్ లతో పాటు ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# సూర్య"అస్తమయానికి ప్రతిబింబరూపాలు

## - ఆకాశంలో వింత దృశ్యాలు

**సూర్య రామడుగు**



రామడుగు మండలం లక్ష్మీపూర్ గ్రామంలో బుధవారం సాయంత్రం సూర్యాస్తమయానికి ఆకాశంలో సుందర దృశ్యాలు ఆవిష్కృతమ య్యాయి.. సాయంత్రం సంధ్యా వేళల్లో ఒక్కసారిగా వాతావరణం చల్లబడి ఆకాశంలో ఇంద్రధనస్సు వెలిసింది. దీంతోపాటు మరికొద్దిసేపటికే ఆకాశంలో వివిధ రకాల రంగులతో ఆకాశం శోభిత వర్ణమైంది. ఈ అపురూప సుందర దృశ్యాలను లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ పోలీస్ కానిస్టేబుల్ దాసరి మల్లేష్ గాయత్రి కెనాల్ పై ఈ అపురూప సుందర దృశ్యాలను తన కెమెరాలో బంధించారు. ఈ అపురూప దృశ్యాలను తన కెమెరాలో బంధించిన మల్లేష్ ను మనము అభినందించాల్సిందే.



# అందరికి అందుబాటులో ' సెల్ బే' సేవలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



సెల్ బే ద్వారా అన్ని రకాల మొబైల్స్ అందరికి అందుబాటులో ఉన్నాయని రియల్ మీ సి ఈ ఓ ఇవాస్ అన్నారు .పెద్దపల్లి జిల్లా కేంద్రం అయ్యప్ప స్వామి ఆలయ సమీపంలో బుధవారం సెల్ బే షోరూం ను ఓపెన్ చేసారు. ఈ సందర్భంగా పలువురు అతిథులు మాట్లాడుతూ తెలంగాణ కు చెందిన మొట్ట మొదటి షోరూం సెల్ బే అన్నారు. అలాగే అన్ని రకాల స్మార్ట్ ఫోన్స్ ఇక్కడ సరసమైన ధరలకే లభించనున్నట్లు తెలిపారు. అలాగే ప్రతీ కొనుగోలుపై రూ. 10 లక్షలు విలువ చేసే బహుమతులు గెలుచుకునే కూపన్స్ పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఒప్పో సేల్స్ డైరెక్టర్ వంశీకృష్ణ, సెల్ బే ఎండి సోమా నాగరాజు, సుహాస్, సుదీప్ పాల్గొన్నారు.

# ఆమనిని"ఘనంగా సన్మానించిన "గ్రామస్తులు"

**- గ్రామ అభివృద్ధి కోసం పాటుపడతా**

**- ఎంపీఒగా ఎంపికైన ఆమని**

**సూర్య రామడుగు**



రామడుగు మండలం కోరుటపల్లి గ్రామానికి చెందిన బందారపు ఆమని గ్రూప్-2లో 765 ర్యాంకు సాధించి ఎంపిఓ గా స ఎంపిక అయిన విషయం తెలిసిందే. బుధవారం ఎంపీఓగా ఎంపికైన ఆమనినిమాజీ సర్పంచులు మన్నే దర్శన్ రావ్ జూపాక మునిందర్ బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ కట్ట రవీందర్ లక్ష్మి కాంత్ రెడ్డి మన్నె కిషన్ చందర్ చేతుల మీదుగా శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేకల రాజు కాంగ్రెస్ యూత్ నాయకులు బుర్ర పవన్ పచ్చిమట్ల వినయ్ టిఆర్ఎస్ నాయకులు భూమయ్య దుర్సెట్టి గోపాల్ కరుణాకర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు యువ్ టివి అధినేత పరామర్శ

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంలో గడ్డం సదానందం కుమారుడు సాయికృష్ణ ఇటీవల రైలు ప్రమాదంలో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న యువ్ టివి అధినేత పాడి ఉదయ్ నందన్ రెడ్డి బుధవారం గడ్డం సదానందం కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. అనం తరం చల్లూరు గ్రామానికి చెందిన బిజెపి మైనారిటీ నాయకులు అబ్దుల్ అఖిల్ ఇటీవల గుండెపోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. అఖిల్ కుమారుడికి పై చదువుల కోసం స్కాలర్ షిప్ ని కూడా అందజేస్తామని వారి కుటుంబానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వీణవంక మాజీ జడ్పీటీసీ దాసరపు ప్రభాకర్, అమృత ప్రభాకర్, సమిడ్ల చిట్టి, ఎండి. నవాజుద్దీన్, అప్పని కొమురయ్య, లోకేష్, తాళ్లపెల్లి కుమార స్వామి, తోట్ల రాకేష్, సిరిగిరి రాజశేఖర్, పస్తాం కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద యూత్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**- అధ్యక్షులుగా గంట్ల రమణారెడ్డి**

**- జనరల్ సెక్రెటరీగా గంట్ల భాస్కర్ రెడ్డి**

**సూర్య రామడుగు**



రామడుగు మండలం దత్తోజిపల్లి గ్రామంలో బుధవారం వివేకానంద యూత్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి . యూత్ అధ్యక్షులుగా గంట్ల రమణారెడ్డి జనరల్ సెక్రటరీగా గంట్ల భాస్కర్ రెడ్డి ఉపాధ్యక్షులు గంటల నవీన్ రెడ్డి కోశాధికారిగా పొన్నం తిరుపతి ప్రచార కార్యదర్శిగా గంట్ల ప్రశాంత్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులు రమణారెడ్డి మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కోసం పాటుపడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ సంఘం సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు

## తిమ్మాపూర్ ఎంపీపీ రేస్‌లో

# అనిల్ కుమార్ మామిడి..!

- ఎస్సీ ఎంపీటీసీ స్థానం నుంచి పోటీ చేసేందుకు సన్నాహాలు
- పోరండ్ల ఎంపిటిసి స్థానంపై గురి
- స్థానిక నేతలను సమన్వయం..చేసుకొని బరిలోకి దిగేందుకు ప్రయత్నం
- ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ నిర్ణయంపైనే ఆధారం



**సూర్య తిమ్మాపూర్**

ఒకవైపు పేదలకు సామాజిక సేవా కార్యక్రమాలతో అండగా ఉంటూ మరోపక్క రాజకీయాల్లో కొనసాగుతున్నారు. పేదలకు ఏదైనా సమస్య వస్తే వారి వెన్నంటే ఉండి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారు. దాదాపు 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉండగా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ అనేక నిరసన కార్యక్రమాలు చేపట్టారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కవ్వంపల్లి సత్యనారాయణ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేశారు. పార్టీ ఏ కార్యక్రమం నిర్వహించాలని పిలుపునిచ్చినా వాటిని విజయవంతం చేసేందుకు నిత్యం పాటుపడుతున్నారు. ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో తిమ్మాపూర్ ఎంపీపీ రేస్‌లో ఉన్నారు. తిమ్మాపూర్ ఎంపీపీ స్థానం ఎస్సీ జనరల్‌కు కేటాయించారు. మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆశీస్సులతో ఎంపీటీసీగా గెలుపొంది ఎంపీపీగా ఎన్నిక అయ్యేందుకు పావులు కలుపుతున్నారు. అతడే ఆ యువ నాయకుడు.. కాంగ్రెస్ సీనియర్ నేత మామిడి అనిల్ కుమార్. తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన మామిడి అనిల్ కుమార్ గత 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు ప్రధాన అనుచరుడుగా గుర్తింపు పొందారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కవ్వంపల్లి సత్యనారాయణ గెలుపు కోసం కష్టపడ్డారు. ఇటు సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతూనే రాజకీయాల్లో కొనసాగుతున్నారు. 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. గత పార్లమెంటు ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జి ఏఐసిసి సెక్రటరీ క్రిస్టోఫర్ తిలక్ కు అనిల్ పి.ఆర్.ఓగా పనిచేశారు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు గెలుపు కోసం క్రిస్టోఫర్ తిలక్ తో కలిసి ప్రచార కార్యక్రమాలలో పాల్గొన్నారు. అదేవిధంగా మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సహకారంతో గొల్లపల్లి గ్రామ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నారు. ఈ మధ్య గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణాన్ని కృషి చేశారు. ఎమ్మెల్యే ద్వారా నిధులు మంజూరు చేసి గ్రామంలో రోడ్ల సమస్య పరిష్కారానికి సహకరించారు. అదేవిధంగా గ్రామం, మండలంలో ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తున్నారు. గొల్లపల్లి గ్రామంలో వైద్య పరంగా ప్రజలు ఇబ్బందులు పడకుండా ఎల్‌ఓసిలు ఇప్పించడంతోపాటు వైద్య చికిత్స పొందిన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం సత్వరమే ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ద్వారా అందేలా చూస్తున్నారు. వీటితోపాటు పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందేలా తన వంతు సహకారం అందిస్తున్నారు. 2009లో జడ్పీటీసీ పోటీ చేసేందుకు మామిడి అనిల్ కుమార్ నామినేషన్ వేశారు. అప్పటి ఎంపీ ప్రస్తుత రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి గా ఉన్న పొన్నం ప్రభాకర్, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు జడ్పిటిసి నామినేషన్ ఉపసంహరించుకున్నారు. మండలంలో ఎంపీపీ, జడ్పిటిసి ఎస్సీ వర్గానికి రిజర్వ్ అయితే తప్పకుండా పోటీ చేసే అవకాశం కల్పిస్తామని పొన్నం ప్రభాకర్ శ్రీధర్ బాబు హామీ ఇచ్చారని అనిల్ కుమార్ పేర్కొన్నారు. ప్రస్తుతం ఎంపీపీ స్థానం ఎస్సి జనరల్ కావడంతో తప్పకుండా తనకే అవకాశం వస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. తిమ్మాపూర్ మండలం పోరండ్ల ఎంపీటీసీ స్థానం నుంచి పోటీ చేసేందుకు ప్రయత్నిస్తు న్నారు. ఈ విషయాన్ని అనిల్ కుమార్ ఎమ్మెల్యే దృష్టికి తీసు కెల్లినట్లు తెలిసింది. మండల కాంగ్రెస్ నేతలతో ఈ విషయంపై అనిల్ కుమార్ చర్చిస్తున్నారు. మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఇతర నేతల సహకారంతో పోటీ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ నిర్ణయం పైనే ప్రధానంగా అనిల్ కుమార్ భవితవ్యం ఆధారపడి ఉంది. అనిల్ కుమార్ తో పాటు మాజీ ఎంపిటిసి, మాజీ సర్పంచి మేడి అంజయ్య, ఇంద్రనగర్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయ కుడు సుంక నరేందర్, నేదునూరు గ్రామానికి చెందిన మనో సీనియర్ నేత రెడ్డి గాని రాజు ఎంపీపీ రేసులో ఉన్నారు. ఎస్సీ వర్గానికి రిజర్వ్ చేసిన ఎంపీటీసీ స్థానం నుంచి పోటీ చేసేందుకు వారు తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు. వారి మనసు లో మాట సైతం ఎమ్మెల్యే విన్నవించినట్లు తెలు స్తోంది. ఇందులో ప్రధానంగా తనకే ఛాన్స్ ఎక్కువగా అవకాశం ఉంటుందని అనిల్ కుమార్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆయన విస్తృతంగా సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తారనే పేరు ఉంది. అనాథ పిల్లలకు వృద్ధ ఆశ్రమంలో తరచు అన్నదాన కార్యక్రమాలు చేపడుతుం టారు. పేదలకు తగిన సహాయం అందిస్తూ ముందుకు సాగుతున్నారు. ఆపదలో ఉన్నా వారికి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారికి 33 సార్లు పైగా రక్త దానం చేశారు. గొల్లపల్లి గ్రామంలో ఇటీవల భారీ వర్షాల కారణంగా బొమ్మల కుంట చెరువు తెగిపోతే వెంటనే ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, అధికారులకు సమాచారం ఇచ్చి మరమత్తు చేయించారు. తాను చేస్తున్న సేవలకు గుర్తించి తప్పకుండా అధిష్టానం, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తనకే ఎంపీపీగా అవకాశం కల్పిస్తారని అనిల్ కుమార్ భావిస్తున్నారు.



## రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయాలి

**- మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

**సూర్య గంగాధర**

స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించి గులాబీ జండా సత్తా చాటాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గంగాధర మండలంలోని బూరుగుపల్లి బిఆర్ఎస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఇంటింటికి తెలియజేసేలా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి ఎంపిటిసి జడ్పిటిసి లతో పాటు, సర్పంచులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సద్వినియోగం చేసుకొని స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని పిలుపునిచ్చారు. రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని దీన్ని ప్రతి కార్యకర్త గడపగడపకు వివరించాలని సూచించారు.పార్టీ అభ్యర్థులను కలిసికట్టుగా ఎంపిక చేసుకుని ముందుకు సాగాలని కోరారు.ఈకార్యక్రమంలో బిఆరెస్ నాయకులు దూలం బాలగౌడ్, సాగి మహిపాల్ రావు, నవీన్ రావు, మడ్లపల్లి గంగాధర్, తిరుపతి కార్యకర్తలు పాల్గొన్నారు.



## మంత్రి శ్రీధర్ బాబు పరామర్శ

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి రంగు సత్యనారాయణ గౌడ్ సతీమణి రంగు శ్యామల గౌడ్ ఇటీవల శాస్త్ర చికిత్స చేయించుకుని ఇంటికి చేరుకోవడం జరిగింది. ఈ నేపథ్యంలో ఆమె ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకోవడం కోసం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వారి స్వగృహానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## యువకుడి చూపు సజీవం

**- నేత్రదానం చేసిన కుటుంబానికి లయన్స్ క్లబ్ అభినందనలు**

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**




8వ కాలనీలో నివసించిన కుమార్ ఇటీవల మృతి చెందగా, ఆయన నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేశారు. దీంతో ఇద్దరు అంధులకు వెలుగులు నిండాయి. సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి నేత్రదానంపై అవగాహన కల్పించగా, కుటుంబ సభ్యులు ముందుకు వచ్చి ఈ మహత్తర దానం చేశారు.ఈ సందర్భంగా కుమార్ సంస్మరణ సభ కుమారస్వామి నగర్‌లో లింగమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. నేత్రదాతకు ఘన నివాళులు అర్పించిన అనంతరం, తల్లి లక్ష్మి, భార్య స్వరూప, అక్క స్వరూప–బావ రవిలకు అభినందన పత్రాలను అందజేశారు.నేత్రదానం చేసిన కుటుంబాన్ని సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, జాతీయ కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి వాసు, పట్టణ అధ్యక్షులు అనంత రాములు పాల్గొన్నారు.

## వీర్నపల్లి ఎస్సీలకు తీవ్ర అన్యాయం

**- బీఎస్పీ మండల అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్**

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలంలో వార్డు నుంచి ఎంపీటీసీల వరకు ఎస్సీలకు తీవ్ర అన్యాయం జరిగింది అని బీఎస్పీ మండల అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బీరయ్య వినతి పత్రం అందజేశారు. ప్రశాంత్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కేటాయింపులు జరిపారో చెప్పాలని డిమాండ్ చేశాడు. ఇప్పటికైన ఏదైనా సాంకేతిక లోపం జరిగితే, లేదా అధికారుల నిర్లక్ష్యం జరిగితే వెంటనే సవరించి జాప్యం చేయకుండా వీర్నపల్లి మండలానికి ఒక్క ఎంపీటీసీ స్థానాన్ని, వివిధ గ్రామాల్లో తప్పిదాలు జరిగిన చోట వార్డుల్లో ఎస్సీలకు చోటు కల్పించాలి అని విజ్ఞప్తి చేశాడు. లేనిపక్షంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఎస్పీ పక్షాన ప్రజల్ని సంఘటితం చేసి బుద్ధి చెప్తుతామని హితవు పలికారు. ఆయన వెంట లింగంపల్లి శంకర్ ఉన్నారు.

## నూతన ఏపీఎం సుదర్శన్ మర్యాద పూర్వకంగా కలిసిన బీఎస్పీ మండల అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలంకు నూతనంగా వచ్చిన ఏపిఎం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీసీ రమణ, సిబ్బంది రాజేందర్, లింగంపల్లి శంకర్ తదితరులు ఉన్నారు.

# “గ్లోబల్ సింగరేణి” గా ఎదగాలని వ్యాపార విస్తరణ చర్యలు

**-136 సంవత్సరాల చరిత్ర గల సింగరేణి సంస్థ - సంస్థ ను మనమే కాపాడుకోవాలి - సిఅండ్ఎండి నూనావత్ బలరాం నాయక్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

“గ్లోబల్ సింగరేణి” గా ఎదగాలని వ్యాపార విస్తరణ చర్యలు చేపట్టడం జరిగిందని సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్ అన్నారు. సింగరేణి కార్మికులు, అధికారులు, వారి కుటుంబ సభ్యులకు, కార్మిక సంఘాల నాయకులకు బతుకమ్మ, దసరా మరియు దీపావళి పండుగల సందర్భంగా సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. మన తెలంగాణ ప్రాంతంలో బతుకమ్మ, దసరా పండుగలను అత్యంత శోభాయమానంగా, భక్తిశ్రద్ధలతో పాటు ఉల్లాసంగా, ఉత్సాహంగా జరుపుకుంటూ ఉంటామని, ఈ ఉత్సాహానికి మరింత శోభను కల్పిస్తూ లాభాల వాటా బోనస్ ను కూడా పండుగకు ముందే అందరికీ పంపిణీ చేయడం జరిగిందన్నారు. సింగరేణి చరిత్రలో అత్యధికంగా 34 శాతం వాటాను రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించగా దాని కింద 819 కోట్ల రూపాయలను సగటున ఒక్కో ఉద్యోగికి రూ.1.95 లక్షల చొప్పున బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. ఇది కాక అతి త్వరలోనే దీపావళి బోనస్ ప్రతీ ఒక్కరికీ సగటున రూ.1.03 లక్షలను కూడా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అలాగే పండుగ అడ్వాన్స్ కింద 25 వేల రూపాయలను కూడా కార్మికులకు అందజేశామని, మొత్తం మీద చూసినట్లయితే సగటున మూడు లక్షల రూపాయల వరకు ఈ పండుగల సందర్భంగా ఉద్యోగులందరికీ అందుతున్నాయన్నారు. ఈ సొమ్మును కుటుంబ అవసరాలకు, భవిష్యత్తు అవసరాలకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సింగరేణి సంస్థ ప్రస్తుతం బొగ్గు మార్కెట్ లో తీవ్రమైన పోటీని ఎదుర్కొంటుందని, ఉత్పత్తి ఖర్చు సగటున టన్నుకు రూ.3,500 ఉండగా అమ్మకం ధర రూ.3,900 ఉందని, కానీ కోల్ ఇండియాతో పాటు, ప్రైవేటు కంపెనీల వారు మనకన్నా తక్కువ ధరకు బొగ్గును ఉత్పత్తి చేస్తూ మనకన్నా తక్కువ ధరకే అంటే 2 వేల రూపాయలకే టన్ను బొగ్గు అమ్ముతున్నారన్నారు. కాబట్టి ఇప్పటివరకు దశాబ్దాల కాలంగా మన దగ్గర బొగ్గు కొంటున్న పెద్ద పరిశ్రమల వినియోగదారులు, చిన్న చిన్న పరిశ్రమల వినియోగదారులు కూడా మన దగ్గర బొగ్గు కొనడానికి ఆసక్తి చూపించడం లేదని, గతంలో ఉన్న డిమాండ్ ఇప్పుడు తగ్గిపోతుందని, చిన్న పరిశ్రమల వారు తీసుకునే బొగ్గులో గత ఏడాది కంటే సగం కూడా తీసుకోలేదన్నారు. పెద్ద పరిశ్రమలైన విద్యుత్ సంస్థల వారు కూడా మనతో ఉన్న ఒప్పందాలను రద్దు చేసుకోవాలని, తక్కువ ధరకు బొగ్గు దొరికే చోటుకి వెళ్లాలని ఆలోచన చేస్తున్నారన్నారు. కొందరు కేంద్ర ప్రభుత్వాన్ని అనుమతి కూడా కోరుతున్నారని, ఇది మన కంపెనీ పరంగా చూస్తే చాలా ఆందోళనకర పరిస్థితి ఉందని, మరి దీనికి పరిష్కారం ఏమిటి? బొగ్గు అమ్మకం ధరను తగ్గించుకోవడమే తక్షణ పరిష్కారం అని అన్నారు. బొగ్గు అమ్మకం ధర తగ్గించాలంటే ఉత్పత్తి ధర కూడా తగ్గించుకోవాలి కదా? ఉత్పత్తి ధర తగ్గాలంటే మనం ఏం చేయాలి? మనకు ఉన్న 8 గంటల షిఫ్టు సమయంలో మన యంత్రాలను పూర్తి స్థాయిలో వాడి, మనం కూడా ఎనిమిది గంటల సమయాన్ని సద్వినియోగం చేస్తే చాలన్నారు. ఇప్పుడు ఉత్పత్తి చేస్తున్న దాని కన్నా దాదాపు 25 శాతం ఎక్కువ ఉత్పత్తి చేయగలమని, కాబట్టి ఉత్పత్తి ఖర్చు ఆ మేరకు తగ్గుతుందన్నారు. కనుక కోల్ ఇండియా కంపెనీల మాదిరిగా తక్కువ ధరకే మనం బొగ్గు అమ్మగలుగుతామని, అప్పుడు మన వినియోగదారులు మన బొగ్గును కొంటారన్నారు. ఇవే విషయాలను నేను స్వయంగా మీ వద్దకు వచ్చినప్పుడు వివరించాను. మల్టీ డిపార్ట్మెంటల్ టీముల ద్వారా కూడా వివరించడం జరిగింది. వీటివల్ల కొంత మెరుగుదల కనిపించినప్పటికీ ఇంకా పూర్తిస్థాయిలో మన పనితీరును నిరూపించుకోలేకపోతున్నాము. సింగరేణిలో ఉన్న సీనియర్ కార్మికులు, యువ కార్మికులు ఈ విషయాన్ని చాలా తీవ్రంగా పరిగణించండి. ఇది మన కంపెనీ, దీనిని రక్షించుకొని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత కూడా మనదే లేదంటే కంపెనీ,



దానితోపాటు మనం, మన తరువాతి తరం వీధిన పడతాము అని ప్రతి ఒక్కరూ గ్రహించాలని కోరారు. ప్రస్తుతం మనం 38 గనుల్లో బొగ్గును ఉత్పత్తి చేస్తున్నామని, కానీ మనం గత కొన్ని సంవత్సరాలుగా వేలంపాటలో పాల్గొనడం లేదు కాబట్టి మనం కొత్త గనులు సాధించుకోలేకపోయాం. దీనివల్ల మనం సత్తుపల్లి, కోయగూడెం వద్ద రెండు పెద్ద బ్లాకులను కోల్పోయామన్నారు. ఇటీవల కార్మిక సంఘాల వారు, సింగరేణి యాజమాన్యం ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించగా రాష్ట్ర ప్రభుత్వం వారు సానుకూలంగా స్పందించి ఇకపై సింగరేణి సంస్థ వేలం పాటలో పాల్గొనాలని, కొత్త బ్లాకులు సాధించాలని ఆదేశించారన్నారు. ఇకపై సింగరేణి సంస్థ కేంద్ర ప్రభుత్వం నిర్వహించే బొగ్గు బ్లాకుల వేలంపాటలో పాల్గొని కొత్త బ్లాకులను మన రాష్ట్రంలోనూ, ఇతర రాష్ట్రాల్లోనూ సాధిస్తుందన్నారు. ఇప్పటికే మనం ఒడిశా రాష్ట్రంలో నైనీ బొగ్గు బ్లాకును ప్రారంభించి ఇతర రాష్ట్రానికి విస్తరించామని, ఇకపై ఈ విస్తరణ కొనసాగుతుందని, సింగరేణి ఒక జాతీయ సంస్థగా ఎదగనుందన్నారు. కొత్త బొగ్గు బ్లాకులు మనం సాధించినప్పటికీ మన పని విధానంలో మార్పు రానట్లయితే అది నిష్ప్రయోజనమేనని స్పష్టం చేశారు. కాబట్టి ప్రతి ఒక్కరూ పని గంటలు సద్వినియోగం చేసుకోవాలని ఉత్పత్తి, ఉత్పాదకత పెంచాలని కోరారు. ఉత్పత్తితో పాటు నాణ్యత పెంపుదలకు కూడా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. వినియోగదారులకు ఇస్తామన్న గ్రేడ్ బొగ్గును మనం సరఫరా చేయకపోయినట్లయితే మనకు తీవ్రమైన పెనాల్టీలు పడుతున్నాయన్నారు. కొందరు వినియోగదారులు నాణ్యత లోపాన్ని చూపిస్తూ బొగ్గు తీసుకోబోమని చెప్తున్నారు. కనుక నాణ్యత పెంపుదలకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఇది అత్యంత ప్రాధాన్యత గల విషయంగా భావించాలని కోరారు. అలాగే గనుల్లో భద్రతపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, కార్మికులు, సూపర్వైజర్లు, అధికారులు ప్రతి పనికి ఉన్న భద్రతా నియమాలు పాటిస్తూ పనులు కొనసాగించాలన్నారు. నిర్లక్ష్యం వల్లనే ఎక్కువ శాతం ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇకపై వ్యక్తిగత నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు జరిగినట్లయితే అటువంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థ వ్యాపార విస్తరణ చర్యల గురించి కూడా కొన్ని విషయాలు మీతో పంచుకోవాలనుకుంటున్నాను. దేశంలో అనేక ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు వ్యాపార విస్తరణ రంగంలోకి అడుగుపెడుతున్నాయి. సింగరేణి సంస్థ ప్రధానంగా బొగ్గు ఉత్పత్తి చేసే కంపెనీ అయినప్పటికీ మరో రెండు దశాబ్దాల తర్వాత పర్యావరణ చట్టాలు, పరిస్థితుల వల్ల బొగ్గు వినియోగం పూర్తిగా తగ్గిపోవచ్చు. అప్పుడు వేరే వ్యాపార మార్గాలు ఎంచుకోవడం కష్టతరం కనుక ఇప్పటి నుండే సింగరేణి సంస్థ ఇతర వ్యాపార మార్గాలను ఎంచుకుంటుంది. సింగరేణి సంస్థకు సుస్థిర ఆర్థిక భవిష్యత్తు ఉండాలని, సంస్థలోని 41,000 మంది కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం వారి సూచన మేరకు సింగరేణి 5 వేల మెగావాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంట్లను రానున్న ఐదేళ్లలో ఏర్పాటు చేయాలని భావిస్తోంది. ఇటీవల రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ ఉత్పాదన్ నిగం లిమిటెడ్ సంస్థతో 1500 మెగావాట్ల సోలార్ విద్యుత్తు, 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాలను సంయుక్తంగా ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగింది. కార్యాచరణ ప్రారంభమైంది. సింగరేణి సంస్థ ప్రస్తుతం ఉన్న 1200 మెగావాట్ల థర్మల్ విద్యుత్తుకు అదనంగా 800 మెగావాట్ల అల్ట్రా సూపర్ క్రిటికల్ థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని నిర్మించబోతుందన్నారు. ఒడిశా రాష్ట్రంలో నైనీ బొగ్గు బ్లాకుకు అనుసంధానంగా 1600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయాలని నిర్ణయించి, అందుకు సంబంధించిన స్థల సేకరణ అనుమతులకు ప్రయత్నాలు ప్రారంభించడం జరిగిందన్నారు. వీటితో పాటు మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గని వద్ద 500 మెగావాట్ల సామర్థ్యంతో పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ ని నిర్మించాలని, ఓపెన్ కాస్ట్ ఓవర్ బర్డెన్ దంపుల పైన అవకాశమున్న చోట పవన విద్యుత్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, మణుగూరుకు సమీపంలోని పగిడేరు వద్ద సుమారు 200 మెగావాట్ల సామర్థ్యం తో జియో థర్మల్ ప్లాంట్ ను కూడా ఏర్పాటు చేయాలని సింగరేణి యోచిస్తోందన్నారు. సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్లో కార్బన్ డయాక్సైడ్ నుండి మిథనాల్ తయారు చేసే ప్రయోగాత్మక ప్లాంట్ విజయవంతమైన నేపథ్యంలో పెద్ద ఎత్తున ఈ ప్లాంటును విస్తరించాలని యాజమాన్యం యోచిస్తోందన్నారు. అలాగే గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్లను కూడా ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగిందని, ఇవే కాకుండా నేడు దేశంలో అత్యంత డిమాండ్ ఉన్న కీలక ఖనిజ రంగంలోకి కూడా సింగరేణి సంస్థ ప్రవేశించిందన్నారు. ఈ మధ్య కేంద్ర ప్రభుత్వం వారు నిర్వహించిన కీలక ఖనిజాల అన్వేషణ వేలంపాటలో పాల్గొని 37.75 శాతం రాయల్టీతో కర్ణాటకలో దేవ దుర్గ ప్రాంతంలో బంగారం మరియు రాగి గనుల అన్వేషణకు లైసెన్సులను సాధించడం జరిగిందని, ఇది సింగరేణి చరిత్ర లో మరొక కొత్త అధ్యాయంగా పేర్కొనవచ్చున్నారు. త్వరలోనే ఇక్కడ అన్వేషణ ప్రారంభించనున్నామన్నారు. అన్వేషణ తర్వాత ఆ గనులను ఎవరు చేపట్టిన సరే వారు ప్రభుత్వానికి చెల్లించే రాయల్టీలో 37.75 శాతం సింగరేణికి దక్కుతుంది. ఇంతేకాక దేశ విదేశాల్లో కూడా కీలక ఖనిజ ఉత్పత్తికి గల అవకాశాలు పరిశీలించడం కోసం రెండు ఏజెన్సీలను నియమించుకొని ప్రయత్నాలు ప్రారంభించాం. అవకాశం ఉన్న చోట సింగరేణి సంస్థ కీలక ఖనిజాల ఉత్పత్తికి పూనుకుంటుందని తెలియజేస్తున్నాను. సింగరేణి గ్లోబల్ పేరుతో అంతర్జాతీయంగా మైనింగ్ కార్యక్రమాలు చేపట్టబోతుందని గర్వంగా తెలియజేస్తున్నాను. ఇవన్నీ ఎందుకంటే..! సింగరేణి సంస్థకు సుస్థిరమైన ఆర్థిక భవిష్యత్తు ఉండాలి. 136 సంవత్సరాల చరిత్ర గల సింగరేణి సంస్థ మరో వందేళ్ల పాటు ఇదేవిధంగా నిలవాలని, “గ్లోబల్ సింగరేణి” గా ఎదగాలని ఈ వ్యాపార విస్తరణ చర్యలు చేపట్టడం జరిగింది. ఈ వ్యాపార విస్తరణ చర్యలకు భారీ ఎత్తున నిధులు అవసరమై ఉంటాయి కాబట్టి వచ్చిన లాభాల్లో కొంత మొత్తాన్ని ఈ అవసరాల కోసం ప్రత్యేకించడం జరిగిందని తెలియజేస్తున్నాను. కార్మిక సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా హైదరాబాద్ లో ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని చేపట్టడం కోసం ప్రయత్నాలు ప్రారంభించాం. త్వరలోనే మన సింగరేణి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని హైదరాబాద్ లో ఏర్పాటు చేయబోతున్నామన్నారు. సింగరేణి సంస్థను కాపాడుకుంటూ ముందుకు తీసుకెళ్లాలంటే మనమంతా మరింత బాధ్యతాయుతంగా పనిచేస్తూ ఉత్పత్తి, ఉత్పాదకతలు పెంచాలని, మార్కెట్ లో పోటీని ఎదుర్కొనడం కోసం కంపెనీ తీసుకునే కొన్ని విధాన పరమైన నిర్ణయాలకు, మార్పులకు సంపూర్ణ సహకారం అందించాలని కోరుతూ ఉద్యోగులందరికీ మరో మారు బతుకమ్మ, దసరా, దీపావళి పండుగల సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

# గ్రామీణ కళాకారులను ప్రోత్సహించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

గ్రామీణ కళాకారులను ప్రోత్సహించాలని మధ్యప్రదేశ్ ప్రభుత్వ కార్యదర్శి పరికిపండ్ల నరహరి అన్నారు. ఈ మేరకు గురువారం బసంత్ నగర్ లో బిట్ బిట్ డ్యాన్స్ అకాడమీ వారు ఈ నెల 12న నిర్వహించే అవార్డుల కార్యక్రమానికి ఆహ్వాన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పరికిపండ్ల నరహరి మాట్లాడుతూ నేడు గ్రామీణ కళాకారులను ప్రోత్సహిస్తే వారు మంచి స్థాయికి ఎదుగుతారని అన్నారు. ఎందరో జానపద మరియు సినీ గాయకులు గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చారని స్పష్టం చేశారు. సి నారాయణ రెడ్డి మన ఉమ్మడి జిల్లా చెందిన వారిని పేర్కొన్నారు. ఎందరో కళాకారులు గాయకులు మన ప్రాంతంలో ఉన్నారని వారిని ప్రోత్సహిస్తే వారికి గుర్తింపు లభిస్తుందని అన్నారు. కళాకారులలో ఉన్న ప్రతిభను గుర్తించి వారికి అవార్డులు అందజేయడం శుభపరిణామని పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో రామగుండం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పిల్లి రాజమౌళి, ఐ.శివ, ఆలయ ఫౌండేషన్ శ్యామ్, డిఓపి, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత ఆశీస్సులు ప్రజలపై ఉండాలి

**సూర్య- సుల్తానాబాద్**



దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి ఎస్ఐ శ్రావణ్ కుమార్ లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పూసాల భక్త మార్కండేయ దేవాలయంలో దుర్గామాత మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని వడ్డించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దుర్గా నవరాత్రులలో భాగంగా పదవరోజు మైసాసుర మర్దని అవతారంలో అమ్మవారిని అలంకరించి అన్ని విధాల కాలుష్య శ్రీ చక్ర నవగ్రహ పంచపాలిక పూజలు నిర్వహించి ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి సంతోష్ రావు, చైర్మన్ వలస నీలయ్య, వలస భాస్కర్, నల్ల శంకరయ్య పెగడ కిషన్, ఎలిగం శ్రీనివాస్, చొప్పరి సదయ్య శ్రీరాముల శంకర్ వడ్డాల రమేష్, పెగడ ఆంజనేయులు, ఆగండ్ల,శ్రీనివాస్, చొప్పరి నరేష్ తోపాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సింగరేణి లో రోజుకు 2.25 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలి

**-14 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ తొలగించాలి - కంపెనీ విస్తరణ ప్రణాళికలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి**

**- పని సంస్కృతి మెరుగు పరిచేందుకు అందరూ కృషి చేయాలి - ఏరియా జీఎంలకు సంస్థ సీఎండీ నేనావత్ బలరాం నాయక్ ఆదేశం**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవడానికి రోజుకు 2.25 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలని సంస్థ చైర్మన్ మరియు ఎండీ నేనావత్ బలరాం నాయక్ ఆదేశించారు. బుధవారం కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన అన్ని ఏరియాల జీఎంలతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. రోజుకు 14 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ ను తొలగించాలన్నారు. గత మూడు నెలలుగా కురిసిన భారీ వర్షాల వల్ల ఈ ఆర్థిక సంవత్సరంలో మొదటి ఆరు నెలల కాలంలో 91 శాతం ఉత్పత్తి లక్ష్యాలను, 93 శాతం రవాణా లక్ష్యాలను మాత్రమే సాధించామని, మిగిలిన ఆరు నెలల్లో ఉత్పత్తి పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వర్షాల వల్ల కలిగిన నష్టాలను భర్తీ చేసుకోవడానికి వీలుగా ఇకపై ఉత్పత్తి లక్ష్యాలను పెంచినట్లు వెల్లడించారు. అలాగే గత రెండు నెలల కాలంలో సింగరేణి సంస్థ




మనుగడకు, ఉజ్వల భవిష్యత్ కు దోహదపడే పలు కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. ముఖ్యంగా కీలక ఖనిజాల అన్వేషణ రంగంలోనూ కంపెనీ అడుగు పెట్టిందని గుర్తు చేశారు. బొగ్గు బ్లాకుల, ఇతర ఖనిజాల వేలంలోనూ పాల్గొనేందుకు ప్రభుత్వం నుంచి అనుమతి లభించిందని పేర్కొన్నారు. అదే సమయంలో సింగరేణి అంతర్జాతీయ కార్యాలయం నిర్మాణం కోసం ఫ్యూచర్ సిటీలో 10 ఎకరాల స్థలాన్ని కేటాయించడంపై ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. సింగరేణి బహుముఖ విస్తరణకు వెళ్తున్న నేపథ్యంలో ఉద్యోగులందరికీ కంపెనీ ఆర్థిక స్థితిగతులు, విస్తరణ ప్రణాళికలపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. ప్రతి ఒక్క ఉద్యోగిలోనూ పని సంస్కృతిని మరింత మెరుగుపరిచేందుకు ప్రతీ ఒక్కరూ ప్రయత్నించాలని, కంపెనీ మనుగడ కోసం ప్రతి ఉద్యోగి ప్రతి షిఫ్ట్ లో 8 గంటలు పనిచేయాలన్నారు. సింగరేణి అంతర్జాతీయ స్థాయిలో రాణించడానికి వీలుగా మానవ వనరుల సమర్థ వినియోగం అత్యవసరం అన్నారు. రక్షణతో కూడిన నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేయాలని స్పష్టం చేశారు. ఉత్పత్తి, ఉత్పాదకత పెంచినప్పుడే బొగ్గు రంగంలో మన మనుగడ ఉంటుందని స్పష్టం చేశారు. ఇకపై ఏరియాల వారీగానూ అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో డైరెక్టర్లు ఎల్.వి.సూర్యనారాయణ(ఆపరేషన్స్), కొప్పుల వెంకటేశ్వర్లు(పి అండ్ పి), గౌతమ్ పొట్రు(పా), మోకాళ్ళ తిరుమల రావు (ఈఅండ్ఎం), హైదరాబాద్ నుంచి కోల్ మూవ్మెంట్ ఈడీ బి.వెంకన్న, జీఎం(కో ఆర్డినేషన్, మార్కెటింగ్) టి.శ్రీనివాస్, అన్ని ఏరియాల జీఎంలు, కార్పోరేట్ జీఎంలు పాల్గొన్నారు.

## హౌస్ కీపింగ్ సిబ్బందికి పిపి కిట్స్, సేఫ్టీ గేర్ పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**




సింగరేణి సంస్థ ఆర్జీ-2 డివిజన్ లో స్వచ్చత హి సేవా -2025' లో భాగంగా 'సఫాయ్ మిత్ర సురక్ష శివిర్స్' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్జీ-2 ఎస్వోటు జీఎం ఏం.రాముడు హాజరై సఫాయి కార్మికులకు పిపి కిట్స్, సేఫ్టీ గేర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్జీ-2 ఏరియా పరిసర గ్రామాల నుండి అనేక మంది సింగరేణి లో సఫాయి కర్మాచారి మరియు హౌస్ కీపింగ్ లో విధులు నిర్వహిస్తున్నారని వారంతా తప్పకుండా వ్యక్తిగత పరిరక్షణ పరికరాలను, సేఫ్టీ గేర్ ను విధిగా వినియోగించాలని తెలిపారు. అనంతరం కాంట్రాక్టు కార్మికులకు మెడికల్ క్యాంపు నిర్వహించి వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ మేనేజర్ (ఎన్విరాన్మెంట్) సురేష్ బాబు, సివిల్ ఈఈ ప్రతాపగిరి రాజు, రాధాకృష్ణ, డాక్టర్ మహిపాల్, పాల్గొన్నారు.

## వైభవంగా సహస్ర దీపంకాలరణమైసూరా సంహారణ

**సూర్య, గంగాధర**



గంగాధర మండలం నాగిరెడ్డిపూర్ గ్రామంలో సహస్ర దీపాలంకరణ మైసూర్ ఘనంగా నిర్వహించారు. ముందుగా దుర్గాదేవికి ప్రత్యేక పూజలు చేసి మహిషాసుర సంహారణ చేశారు. మహిళలు అంతా కలిసి సహస్ర దీపాలంకరణ చేశారు. గ్రామంలో చిన్న పెద్ద అందరు కలిసి ఆనందంగా గడిపారు. ఈకార్యక్రమంలో భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఇబ్బందులు కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. గంగాధర ఎస్సై వంశీ కృష్ణ ఆధ్వర్యంలో బందోబస్తూ నిర్వహించారు.

## ప్రతి ఒక్కరు సైబర్ నేరాల పట్ల అవగాహన ఉండాలి

**-మంథని సిఐ బి.రాజు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ప్రతి ఒక్కరు పట్ల అవగాహన ఉండాలని మంథని సిఐ బి.రాజు అన్నారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు సైబర్ జాగృతి దివాస్ లో భాగంగా రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని విటిసి కార్యాలయంలో సైబర్ క్రైమ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సు కి సిఐ బి.రాజు హాజరై మాట్లాడారు. సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనుమానితుల నుంచి ఫోన్ చేస్తే బ్యాంక్ వివరాలు, తదితర వాటిని తెలియజేయవద్దన్నారు. ఫోన్ లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, ఫోన్-పే, గూగుల్-పే, ఈ-కేవైసీ అప్డేట్ వివరాలు అడిగితే చెప్పకూడదని సూచించారు. సైబర్ నేరాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్లు బ్యాంక్ మేనేజర్లు గా చెప్పుకుంటూ ఫోన్ చేస్తూ మీ బ్యాంకు వివరాలు అడిగితే చెప్పవద్దని, అలాగే వివిధ పద్ధతుల్లో బ్లాక్ మెయిల్ చేసే విధంగా సైబర్ నేరగాళ్లు వ్యవహరిస్తున్నారని ప్రతి ఒక్క సెల్ వినియోగదారులు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు సైబర్ నేరాలకు గురైనపుడు వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ కు వెంటనే డయల్ చేసి ఫిర్యాదు చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో రామగిరి ఎస్సై టి. శ్రీనివాస్, ఏఎస్ఐ కొత్త వినోద్, విటిసి మేనేజర్ సుజిత్, విటిసి ఇన్స్ట్రక్టర్ నాగెల్లి సాంబయ్య, అనంతుల శ్రీనివాస్, మార్త వీరన్న, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్జీ-2 డివిజన్‌లో 110 శాతం బొగ్గు ఉత్పత్తి

**-జీఎం బండి వెంకటయ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-2 డివిజన్ లో 2025-26 సంవత్సరానికి గాను బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల వివరాలను తెలియజేస్తూ ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య పత్రిక ప్రకటనలో తెలియజే శారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఆర్జీ-2 ఏరియాకు కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాలలో 3396 300 టన్నులకు గాను 3729675 టన్నులతో 110 శాతం బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడం జరిగింది. అలాగే సెప్టెం బర్ మాసానికి గాను లక్ష్యాలలో 830000 టన్నులకు గాను 427485 టన్నులతో 52 శాతం బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడం జరిగిందని తెలిపారు. అలాగే ఓవర్ బర్డ్ అని తొలగింపు లక్ష్యాలలో సెప్టెంబర్ మాసా నికి గాను కేటాయించిన 3900000 క్యూబిక్ మీటర్ల కు గాను 35980 56 క్యూబిక్ మీటర్ల తో 92 శాతం, 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 27550000 క్యూబిక్ మీటర్ల కు గాను 25958655 క్యూబి క్ మీటర్ల తో 94 శాతం ఉత్పత్తి లక్ష్యాలను సాధించడం జరిగిందని తెలి పారు. ఈ మాసంలో అధిక వర్షాలు కారణంగా ఉత్పత్తి లక్ష్యాలకు తీవ్ర మైన అంతరాయం ఏర్పడడం వల్ల కొంతమేర వెనుకబడి ఉన్నప్పటికీ సింగరేణి వ్యాప్తంగా బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల సాధనలో మొదటి స్థానంలో ఉన్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్జీ-2 ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగులకు అధికారులకు, యూనియన్ నాయకులకు అభినందనలు తెలియజేస్తున్నాను . రాబోయే రోజుల్లో మన ఏరియా కు కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాలను ముందుగానే సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు తెలిపారు. అలాగే ఉద్యోగులందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు అమ్మవారి కృపాకటాక్షాలు ఉండాలని కోరారు.

## ప్రజల ఆకాంక్ష తీర్చేది కాంగ్రెస్ ప్రభుత్వం

**- గెలుపు గుర్రాలకే కాంగ్రెస్ టికెట్లు - అన్ని స్థానాల్లో కాంగ్రెస్ దే విజయం**

**- కాంగ్రెస్ ఇంచార్జి వి. ప్రణవ్ బాబు**

**సూర్య, హుజురాబాద్**



ప్రజలు నిరంకుశ ప్రభుత్వాన్ని దించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె నెక్కించిన తర్వాత ప్రజల ఆకాంక్ష మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తూ ముందుకు సాగుతుందని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజా ఆదరణ పొందామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత విద్యుత్తు లాంటి అనేక పథకాలతో ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధిని సమపాల్లలో ముందుకు తీసుకుని వెళుతుందన్నారు. ప్రతి గ్రామంలో ఏదో ఒక ప్రభుత్వ పథకం పొందిన లబ్ధిదారులు ఉన్నారని, వారి ఆశీస్సులతో స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందన్నారు.

**- కాంగ్రెస్ లో ఎలాంటి గ్రూపులు లేవు....**

హుజురాబాద్ నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి గ్రూపులు లేవని ప్రణవ్ బాబు స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీ ఫామ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అయిన తానే ఇవ్వనున్నట్లు ఆయన అన్నారు. వివిధ సర్వేల అనంతరం అభ్యర్థుల ఎంపిక అధిష్టానం సూచనల మేరకు జరుగుతుందని, రాబోయే ఎన్నికల్లో గెలుపు గుర్రాలకు టికెట్లు కేటాయించడం జరుగుతుందని అన్నారు. హైదరాబాద్ నియోజకవర్గంలో ఐదు మండలాల్లో సర్పంచులు, ఎంపిటిసిలు, జడ్పీటిసిలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించి కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తారని అన్నారు. ఎన్నికలు జరగవని బిజెపికి చెందిన ఒక పెద్ద నాయకుడు, బిఆర్ఎస్ కు చెందిన మరొక నాయకుడు అనడం సరికాదని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తాను నిధులు మంజూరు చేయించానని చెప్పుకోవడం సొమ్ము ఒకడిది.... సోకు ఒకడిది.... అన్న చందంగా ఉందని అన్నారు. హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలకు నిధులు మంజూరు చేయించింది తానేనని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాయికల్ పట్టణంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు


**సూర్య,రాయికల్**



బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు గౌరమ్మ ఉయ్యాలో.. అంటూ మహిళల బతుకమ్మ పాటల మధ్య, డీజే పాటల మధ్య మహిళలు ఉల్లాస ంగా బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శివాజీ,గాంధీ చౌక్, పటేల్ విగ్రహం బై పాస్ రోడ్డు గుండా బతుకమ్మ ల తోటి మహిళలు పెద్ద ఎత్తున ర్యాలీగా బయలుదేరి బస్ స్టాండ్ ఆవరణలో మహిళలంతా గుమి గూడి ఉయ్యాల ఆటపాటలతో ఉత్సాహం గడిపారు. అనంతరం ర్యాలీగా వెళ్లి పెద్ద చెరువులో నిమజ్జనం చేశారు. భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగ కుండ రాయికల్ ఎస్సై సుధీర్ రావు తమ సిబ్బంది తో కలిసి రక్షణ చర్యలు చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ మనోహర్ ఆధ్వర్యంలో మహిళలకు త్రాగు నీటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టారు. అలాగే పారిశుధ్య నివారణ చర్యలు చేపట్టగా, విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ పాలక మండలి సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిషాసుర మర్ధిని కార్యక్రమం

**సూర్య,రాయికల్**



మండలం లోని రామాజీపేట్ గ్రామంలో శ్రీ నవ దుర్గ సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గ శరన్నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా మహిషాసుర మర్ధిని కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిషాసురున్నీ దుర్గ మాత సంహరించే విధానాన్ని ప్రజలు ఆసక్తి గా తిలకించారు. మహిసురున్ని మర్దన చేసి, టపాసులు బాణచంచాలు కాల్చి సంబరాలు చేసుకున్నారు. అనంతరం సేవ సమితి సభ్యులు, పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమానికి యువకులు, మహిళలు, పిల్లలు భారీగా తరలి వచ్చారు. ఈ కార్యక్రమంనకు హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలు కమిటీ సభ్యులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో నవ దుర్గ సేవ సమితి సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.